


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 308 | గురువారం 19 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 308 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 19 THURSDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00

## అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సరికాదు: షర్మిల



అమరావతి: జమిలి ఎన్నికల బిల్లులను పార్లమెంటులో ప్రవేశ పెట్టడంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు గుప్పించారు. భారత రాజ్యాంగంపై బీజేపీ దాడి కొనసాగుతూనే ఉందని మండిప డ్డారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి... బీజేపీ రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకు రావాల నుకుంటున్నారని దుయ్యబట్టారు. పార్లమెంటులో పూర్తి మెజార్టీ లేకపోయినా రాజ్యాంగ వ్యతిరేక ంగా బిల్లులను ప్రవేశపెట్టడం... బీజేపీ నిరంకుశ విధానానికి నిదర్శనమని షర్మిల అన్నారు. అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సమంజసం కాదని చెప్పారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న జమిలి బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని షర్మిల అన్నారు. రాజ్యాంగ సవరణకు కావాల్సిన మూడింట రెండొంతుల మోజార్టీ బీజేపీకి లేదనే విషయం లోక్ సభలో ఓటింగ్ తో తేలిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూలిపోతే... రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎందుకు కూలిపోవాలని... ఇందులో ఏమైనా అర్థం ఉందా? అని ప్రశ్నించారు. లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకే బెడిసికొట్టిందని చెప్పారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదని స్పష్టం చేశారు.

### నూజివీడు మామిడి ఇమేజ్ పెంచేలా..

## చంద్రబాబు సర్కార్ సంచలన నిర్ణయం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాల వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుంది. గతంలో లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతుల సమస్యలు విని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ క్రమంలో మామిడి రైతుల సౌకర్యార్థం నూజివీడు మార్కెట్ యార్డ్ లో వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు 30 కోట్ల రూపాయలను మంజూరు చేసామని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. నూజివీడు మామిడికి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.నేడు నూజివీడు మార్కెట్ యార్డ్ లో సౌకర్యాల ఏర్పాటు పైన రైతులు, వ్యాపారస్తులు, అధికారులతో సమీక్షించిన మంత్రి నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారని, అయితే రైతులకు భరోసా కల్పించడం కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపడుతుందని అన్నారు.రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పథకాలను అందిస్తున్నారని పేర్కొన్నారు. నూజివీడు మామిడి ఇమేజ్ ను మరింత పెంచడం కోసం నాణ్యమైన మామిడి పంట కోసం రైతులు కృషి చేయాలన్నారు. నూజివీడు మామిడి కి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూజివీడు నాణ్యమైన మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన ఎయిర్ కార్గో సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామని మంత్రి తెలిపారు.ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను, ఫుడ్ పార్క్ ను నూజివీడు ప్రాంతంలో ఏర్పాటు చేసి నూజివీడుకు బంగారు భవిష్యత్తును అందిస్తామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. వ్యవసాయం మరియు అనుబంధ రంగాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత ప్రాధాన్యతని ఇస్తున్నారు అని తెలిపారు . గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు బీమా పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని కూడా ఆయన పేర్కొన్నారు.మామిడి పరిశోధనా సంస్థ శాస్త్రజ్ఞులు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని సూచనలు చేయాల్సిన అవసరం ఉందని, క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి ఉత్పత్తి కోసం తీసుకోవలసిన చర్యలను సూచించాలని పేర్కొన్నారు. నూజివీడు మామిడి రైతులకు ప్రభుత్వం అడుగడుగునా అండగా నిలుస్తుందని, వారికి కావలసిన సకల సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో బాపట్ల నంబెర్ వన్‌గా ఉండాలి

- పురుగుమందులు, రసాయనాల వాడకాన్ని తగ్గించడానికి కృషి చేయాలి...
- డ్రోన్ల వినియోగం, ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించి శిక్షణలు ఇవ్వాలి...
- 18, 19 తేదీలలో ధాన్యం పంటను కోయరాదు....





రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 18 : బాపట్ల జిల్లాను ప్రగతి పథంలో నడిపించేందుకు అధికారులంతా ప్రత్యేక చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని జిల్లాల కంటే బాపట్లను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లతో ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశం అంశాలపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. 12 శాఖల పనితీరుపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. స్వర్ణ ఆంధ్ర-2047 లక్ష్యం దిశగా ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని కలెక్టర్ తెలిపారు. అధికారులంతా ప్రభుత్వ ఉద్దేశాలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. బాపట్ల జిల్లాలో ఉత్పత్తులు పెంచడం, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా సద్వినియోగం చేసుకునేలా అధికారులు పనిచేయాలన్నారు. ఇందుకోసం సమగ్ర ప్రణాళిక ఉండా లన్నారు. బాపట్ల జిల్లా అభివృద్ధికి మూలాలను గుర్తించండి, వనరులను బలోపేతం చేయాలని సూచించారు. ప్రణాళికతో ప్రగతి బాటలో పయనిం చడానికి కృషి చేయాలన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడిన బాపట్లలో రైతు ఉత్పత్తులను మరింత పెంచాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రస్తుతం 34 వేల ఎకరాలలో 31 వేల 201 మంది రైతులు ప్రకృతి వ్యవసాయంతో

2వ పేజీలో

### జల్ జీవన్ మిషన్‌లో గత వైసీపీ ప్రభుత్వం..

## రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసింది: పవన్ కల్యాణ్

**విజయవాడలో జల్ జీవన్ మిషన్ పై వర్క్ షాప్**

**జల్ జీవన్ మిషన్ ను బలోపేతం చేస్తామన్న పవన్**

**ప్రతి ఒక్కరికీ పరిశుభ్రమైన నీటిని అందించడమే మిషన్ లక్ష్యమని వ్యాఖ్య**



అమరావతి: గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జల్ జీవన్ మిషన్ లో గత ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విజయవాడలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో పవన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. జల్ జీవన్ మిషన్ ను మరింత బలోపేతం చేస్తామని పవన్ తెలిపారు. నీటి సమస్యతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారని... ఈ సమస్య పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యతగా తీసుకోవాలని చెప్పారు. జనవరి నెలాఖరుకు డీపీఆర్ తీసుకుని జల్ శక్తి మంత్రికి ప్రతిపాదన పంపిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ నిరంతరం పరిశుభ్రమైన నీటిని అందించాలనే ఆకాంక్షతో జల్ జీవన్ మిషన్ ప్రారంభమయిందని చెప్పారు. ప్రతి మనిషికి రోజుకు సగటున 55 లీటర్ల పరిశుభ్రమైన నీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 70 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్టు చెప్పారు.

## తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే సామాన్యులకు అదిరిపోయే శుభవార్త



అమరావతి: తిరుమలలో శ్రీవారి దర్శనానికి వెళ్లే సామాన్య భక్తులకు శుభవార్త చెప్పేందుకు టీటీడీ సిద్ధమైంది. దశాబ్దాల కాలంగా తిరుమల శ్రీవారి దర్శనం కోసం భక్తులు రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితికి చరమగీతం పాడేందుకు ఏఐ టెక్నాలజీతో టీటీడీ కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు తిరుమల స్వామివారిని దర్శించుకోవడానికి క్యూలైన్లలో ఇబ్బందులు పడుతున్న క్రమంలో సామాన్య భక్తులకు గంటలోనే దర్శనం కల్పించడానికి టీటీడీ సిద్ధమైంది.టీటీడీ చైర్మన్ గా బిఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టిన నాడే తిరుమల స్వామివారిని గంటలోగా దర్శించుకునే వెసులుబాటు కల్పిస్తామని సంచలన ప్రకటన చేసి శుభవార్త చెప్పారు. ఇక ఆ మాట మేరకు ప్రస్తుతం కేవలం గంట వ్యవధిలోనే స్వామివారి దర్శనాన్ని కల్పించడం కోసం టిటిడి పాలకమండలి ఇటీవల చేసిన తీర్మానాన్ని అమలు చేయడానికి కసరత్తు మొదలైంది.తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం వెళ్లిన భక్తులకు శీఘ్రదర్శనం కల్పించడం కోసం మొదటగా వారి ఆధార్ కార్డు నెంబరుతో, ఫేస్ రికగ్నైజేషన్ తో కూడిన రసీదును అందించడం కోసం శ్రీవారి దర్శన సమయాన్ని సూచిస్తూ డిజి లాకర్ తరహాలో ఒక టోకెన్ ను అందిస్తారు.ఈ టోకెన్ అందుకున్న భక్తులు వారికి సూచించిన సమయానికి నేరుగా వైకుంఠంలో క్యూ కాంప్లెక్స్ వద్దకు చేరుకుంటే అక్కడ ఏర్పాటు చేసిన ఫేస్ రికగ్నైజేషన్ ఎంట్రెన్స్ ద్వారా స్కానింగ్ పూర్తిచేసుకుని నేరుగా క్యూ లైన్ లోక

2వ పేజీలో

### అంబేడ్కర్‌ను అవమానించని పార్టీ నుంచి వచ్చా..

## నా పూర్తి ప్రసంగాన్ని చూడండి!: అమిత్ షా



న్యూఢిల్లీ : కలలో కూడా అంబేడ్కర్ ఆలోచనలను అవమానించలేని పార్టీ, సిద్ధాంతం నుంచి తాను వచ్చానని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. రాజ్యసభలో తాను చేసిన పూర్తి ప్రసంగాన్ని మీడియా కూడా ప్రజలకు చూపించాల న్నారు.నిన్న రాజ్యసభలో ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ప్రతిపక్షాలు పదేపదే అంబేడ్కర్... అంబేడ్కర్... అంబేడ్కర్ అంటున్నాయంటూ కాంగ్రెస్ సహా విపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో అమిత్ షా.. అంబేడ్కర్‌ను అవమానిం చారంటూ ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. ఈ అంశంపై ఆయన బుధవారం స్పందించారు.కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌కు వ్యతిరేకమన్నారు. రాజ్యసభలో తాను మంగళవారం చేసిన వ్యాఖ్యలను వక్రీకరించిందన్నారు. కాంగ్రెస్ దేశంలో అవాస్తవాలను వ్యాపింప చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరిం చిందని, దీనిని తాను ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీయే అంబేడ్కర్ వ్యతిరేకి.. రిజర్వేషన్ వ్యతిరేకి... రాజ్యాంగ వ్యతిరేక పార్టీ అని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ఎప్పుడూ అంబేడ్కర్ స్మారకాన్ని నిర్మిం చలేదన్నారు. కానీ బీజేపీ మాత్రం ఆయనకు ఎప్పుడూ గౌరవాన్ని ఇచ్చిందని వ్యాఖ్యానించారు. తన ప్రసంగం రాజ్యసభ రికార్డుల్లో చాలా స్పష్టంగా ఉందని వెల్లడించారు. తాను రాజీనామా చేయాలని ఖర్గే డిమాండ్ చేస్తున్నారని, అలా చేయడానికి తాను సిద్ధమే అన్నారు. కానీ మరో పదిహేనేళ్లు వారు ప్రతిపక్షంలోనే ఉండాలని, తన రాజీనామా వల్ల వారికి వచ్చేదేమీ లేదన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో బాపట్ల నంబెర్ వన్‌గా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

పంటల సాగు చేస్తున్నారన్నారు. రైతులను మరింత చైతన్య పరుస్తూ... పురుగుమందులు, రసాయనాల వాడకాన్ని తగ్గించడానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రోన్ల వినియోగం, ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించి శిక్షణలు ఇవ్వాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకి సి సి ఆర్ సి కార్డులు అందించి, రుణ సదుపాయం కల్పించాలన్నారు. ధాన్యం సాగు సమయంలో పొలం గట్లపై ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలన్నారు. ఉద్యానవన పంటల ఉత్పత్తి పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందన్నారు. సూక్ష్మ, బిందు సేద్యం పెరగాలన్నారు. ఆయిల్ ఫామ్ పంటల విస్తీర్ణం పెరగాలన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పంటలకు ప్రోత్సాహం అందించాలన్నారు. పంటల బీమా వర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ఈనెల 18, 19 తేదీలలో ధాన్యం పంటను కోయరాదని కలెక్టర్ తెలిపారు. ధాన్యం పంటలు తడిచి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, రైతులకు విస్తృత ప్రచారం చేయాలన్నారు. పశు సంపద పెరగడానికి అధికారులు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గోకులాలు, గేదెల షెడ్లను లక్ష్యం మేరకు నిర్మించాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలో 5.91 లక్షల మెట్రిక్ టన్నుల పాలు ఉత్పత్తి అవుతుండగా మరింత పెరిగేలా చూడాలన్నారు. గేదెలకు లక్ష్యం మేరకు డోసులు పంపిణీ చేయాలన్నారు. సముద్రంలోకి వెళ్లే ప్రతి మెకనైజ్డ్ బోట్, నాన్ మెకనైజ్డ్ బోట్ లను గుర్తించడానికి ఫాన్స్ ట్రాన్స్ పాండర్ యంత్రాలు బిగించాలన్నారు. కార్బన్ ఉద్గారాలు తగ్గించడానికి ఇ-క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. గృహాల సర్వేలో కుటుంబాలన్నింటిని జియోట్యాగింగ్ చేయాలన్నారు. ఆరేళ్లలోపు చిన్నారుల అందరికీ ఆధార్ కార్డులు విధిగా నమోదు చేయాలన్నారు. తీర ప్రాంతాలలోని ప్రభుత్వ భూములన్నింటిలో విస్తృతంగా మొక్కలు నాటించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ, డ్వామాశాఖల అధికారులు సమన్వయంతో ఉపాధి హామీ పథకం ద్వారా తీర ప్రాంతంలో మొక్కలు నాటాలన్నారు. పంట కాల్వల మరమ్మతు పనులు గడువులోగా జల వనరుల శాఖ అధికారులు చేపట్టాలన్నారు. వరదల సమయంలో మంజూరు చేసిన అత్యవసర పనులకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. పల్లె పండుగ పనులు సంక్రాంతిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పేదలకు భృతికల్పించేలా ఉపాధి హామీ పనులు విరివిగా చేపట్టాలన్నారు. అమృత్-2 పథకం కింద పట్టణాలలోని ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ లు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. చెత్త తొలగించే కార్యక్రమం పక్కాగా జరగాలన్నారు. చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమం నిర్విరామంగా కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాలలో రహదారులకు ఇరువైపులా చెత్త కనిపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పారిశుధ్య కార్యక్రమాలపై నిర్లిప్తత ప్రదర్శిస్తే శిక్షించడానికి వెనుకాడేది లేదన్నారు. డయేరియా వంటి కేసులు నమోదైతే అధికారులే బాధ్యులవుతారని స్పష్టం చేశారు. మరుగునీటి కాల్వల వ్యవస్థ సక్రమంగా నిర్వర్తించాలన్నారు. వీధిలైట్లు మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. అన్నా క్యాంటీన్ల నిర్వహణలో బాపట్ల జిల్లాలో సంతృప్తి స్థాయిని పెంచాలని తెలిపారు. ముఖ్యంగా సమయపాలన పాటించేలా అధికారుల పర్యవేక్షణ పెరగాలన్నారు. కుక్కలకు వ్యాక్సినేషన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్ళే సామాన్యులకు అదిరిపోయే శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లి త్వరితగతిన స్వామివారిని దర్శించుకుంటారు. ఈ విధానంలో కేవలం గంటలోనే స్వామి దర్శనం దొరుకుతుంది.అయితే ఈ డిజి లాకర్ టోకెన్లను భక్తులకు సరిపడా ఇవ్వడం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద 30 కౌంటర్లను మరో 30 స్కానింగ్ ఫేస్ రికగ్నైజేషన్ ఎంట్రన్స్ లను ఏర్పాటు చేస్తారు. విమానాశ్రయాల తరహాలో సిబ్బందితో పని లేకుండా ఆటోమేటిక్ గా పనిచేసే డిజి లాకర్ పద్ధతిని తీసుకు వస్తే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో కేవలం గంట సమయంలో గానే శ్రీవారి దర్శనం భక్తులకు కల్పించే అవకాశం ఉంటుంది.అయితే ఈ విధానం అమలు చేయడం కోసం కావలసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్వేర్ ను అందించడం కోసం నాలుగు విదేశీ సంస్థలు ముందుకు వచ్చాయి.. ఈ సంస్థలు నేటి నుంచి వారం రోజుల పాటు టీటీడీలో అమలు చేయనున్న ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రొజెక్టర్ ప్రజెంటేషన్ ద్వారా టిటిడి ఉన్నతాధికారులకు చూపించనున్నారు.వారం రోజుల పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై పూర్తి అవగాహన కలిగిన తర్వాత ఈ నాలుగు సాఫ్ట్వేర్ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపి ఈ మేరకు ఒప్పందం చేసుకుంటారు. ఆపై మూడు మాసాలలోగా భక్తులకు ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి అన్ని ఏర్పాట్లు చేస్తారు. ఇక ఈ మేరకు తిరుమలకు వస్తున్న భక్తులసంఖ్య వారినుంచి సేకరిస్తున్న సమాచారం తదితర పూర్తి వివరాలను సదరు సాఫ్ట్ వేర్ సంస్థలకు టీటీడీ అందిస్తుంది.ఇక ఇప్పటికే ఈ మేరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా భక్తులకు కేవలం గంటలోపే శ్రీవారి దర్శనం కల్పించే నూతన విధానం టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలిసి పూర్తి వివరాలను చర్చించారు. కేవలం గంటలోపు సామాన్య భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కలుగుతుంది. ఈ విధానం సక్సెస్ అయితే టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు పేరు టీటీడీ చరిత్రలో నిలిచిపోతుంది.

## మహిళలకు చేయూత నందించిన "రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల"....

# అర్హులైన 12 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ


రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 18 : పేద మహిళలకు చేయూత నందించి, తమ కుటుంబాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్లేందుకు మహిళలు కుడా బాగాస్వాములై ఆర్థిక చేయూత నంది0చాలన్నదే "రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల" ఉద్దేశ0 అని "రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల" కార్యదర్శ వేజండ్ల శ్రీనివాస రావు అన్నారు. బుధవారం "రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల" సభ్యులతో కలిసి స్థానిక రోటరీ కళ్యాణ మండపం వద్ద నిరుపేదలైన 12 మంది పెదమహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శ వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ మరియు బి జి ఆర్ మైనింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్ వారి సౌజన్యంతో అర్హులైన 12 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలు వాళ్ల కాళ్ల మీద వాళ్ళు నిలబడి కుటుంబానికి




ఎంతో కొంత ఆర్థిక చేయూతన 0దిస్తు ఇంకొకరి మీద ఆధారపడకుండా తమ వంతు కుటుంబానికి ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్తరనే ఉద్దేశంతో వారు మహిళలకు కుట్టు మిషన్లు అందజేయటం జరిగింది అని శ్రీనివాసరావు అన్నారు. రోటరీ సభ్యురాలు డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఈ కుట్టు మిషన్లను మీ కుటుంబ ఆర్థిక స్తోమత కి ఉపయోగపడే విధంగా వాడుకోవాలని మీరు మరింత అభివృద్ధి చెందాలని, రోటరీ సంస్థను ఎప్పుడు గుర్తుపెట్టుకోవాలని ఆమె కోరారు. అనతరం రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ మరియు బి జి ఆర్ మైనింగ్ ఇన్ఫ్రో లిమిటెడ్ వారికి మా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల తరుపున, మరియు కుట్టు మిషన్లు మహిళా లబ్ధిదారుల తరపున వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు ఉపేంద్ర గుప్త, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు, రోటరీ సీనియర్ సభ్యులు ఇ. హరిబాబు, జె. వి కృష్ణారావు, డాక్టర్ వీర రాఘవయ్య, డాక్టర్ జాగర్లమూడి లక్ష్మి మరియు తదితర రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా 41 రోజులు ముగిసిన స్వాముల చద్ది కార్యక్రమం





రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 18 : అయ్యప్ప స్వామి ఆశీస్సులతోనే ఇన్ని సంవత్సరాలుగా మాలదారులకు చద్ది కార్యక్రమం నిర్వహి0చాగలు గుతున్నానని మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. గత 41 రోజులుగా వివిధ మాలలు ధరించి దీక్ష తీసుకున్న స్వాములకు మరియు భావానీలకు "శ్రీ గంగా పార్వతీ సమేత సోమేశ్వర స్వామి" దేవస్థానంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సద్ది కార్యక్రమం బుధవారంతో ముగియడంతో పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూర్ణాహుతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అయ్యప్ప స్వామి పీఠం వద్ద స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బుధవారం చివరి రోజు కావటం తో మాలధరించిన స్వాములకు చద్ది వడ్డించారు. ఈ సందర్భంగా గురుస్వామి కటిక0 సుబ్బారావు మాట్లాడుతూ గత 24 సంవత్సరముల క్రితం కొందరు దాతల సహకారం తో స్వాములకు చద్ది కార్యక్రమం ప్రారంబించగా గత 19 సంవత్సరాలుగా అన్నం సతీష్ ప్రభాకర్ తన



సొంత నిధులతో సోమేశ్వర స్వామి దేవస్థానంలో మాల ధరించిన స్వాములకు చది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, రానున్న రోజుల్లో కుడా అనేక సంవత్సరాల పాటు స్వాములకు చద్ది అందించే భాగ్యాన్ని ఆ స్వామీ అన్నం సతీష్ ప్రభాకర్ కు ప్రసాది0చాలని, ఆయన చద్ది దాతగా కలకాలం నిలచే అవకాశం ఆ భగవంతుడు ప్రసాది ంచా లని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు అన్నం సతీష్ ప్రభాకర్ పై ఎల్లవేళలా ఉండాలని, మరెందరికో ఆయన సేవలు అందించాలని ఆ అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్ర మమునకు అధిక సంఖ్యలో స్వాములు పాల్గొని చద్ది కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మటన్ అమ్మే వారు జంతు వధశాల నందు మాత్రమే వధించాలి

## ప్లాస్టిక్ నిషేధం కావటం తో మటన్ కొనే వారు స్టీల్ బాక్స్ లు తెచ్చుకోవాలి...
## ప్లాస్టిక్ నిషేధించబడిందన్న బోర్డులు ఏర్పాటు చేయాలి...



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 18 : మటన్ అమ్ముకునే యజమానులు తప్పనిసరిగా జంతు వధశాల నందు మాత్రమే వధించాలి లేని పక్షంలో కటిన చెర్యలు ఉంటాయని కమీషనర్ జి.రఘునాథ రెడ్డి హెచ్చరించారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలో గల మటన్ దుకాణాల యజమానులతో బుధవారం పురపాలక సంఘ కార్యాలయము నందు మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి సమావేశం నిర్వహించారు. మటన్ అమ్మకాలు నిర్వహించే యజమానులు జంతు వధశాల నందు మాత్రమే వధించాలని తెలియజేశారు. విక్రయ దారులకు ప్యాకింగ్ చేసి ఇచ్చేటప్పుడు ప్లాస్టిక్ కవర్లలో కాకుండా ఆకులలో ప్యాకింగ్ చేసి ఇవ్వాలన్నారు. విక్రయదారులు ఇంటి వద్ద నుండే స్టీల్ బాక్సులు తీసుకుని వచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. దుకాణాల వద్ద ప్లాస్టిక్ నిషేధించబడినది అని బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశము నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు సి.హెచ్ కరుణా , డి. శ్రీనివాసరావు మరియు మటన్ దుకాణ యజమానులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కు మొదటి రోజు ప్రారంభమైన శిక్షణా కార్యక్రమము



రామసముద్రం.డిసెంబర్ 18 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలోని స్థానిక శ్రీ శక్తి భవనము నందు ఎంపీడీవో భాను ప్రకాష్ అధ్యక్షతన బుధవారం ఆంద్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగము అద్వర్యము లో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ క్రింద డి పి ఆర్ సి చిత్తూరు వారి ఆధ్వర్యములో గ్రామ సర్పంచ్ లకు,గ్రామీణ ప్రాంతాలలో పని చేయు పంచాయతీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లు , ఏఎన్ఎం లకు,సర్వే అసిస్టెంట్ లకు,ఎనర్జీ అసిస్టెంట్ లకు,వీఆర్వో లకు, వెటర్నరీ అసిస్టెంట్ లకు, మహిళా పోలిసు లకు , అగ్రికల్చర్ అసిస్టెంట్ లకు,సిరి కల్చర్ అసిస్టెంట్స్, ఐ.సి.డి.యస్. ఉద్యోగులకు అవగాహన తెలిపారు.సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కు మండల పరిధి లో పని చేయు ఉద్యోగులు, మరియు మండల స్థాయి అధికారులకు,2 రోజుల శిక్షణా కార్యక్రమము లో భాగముగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు - 17, 9 థీమ్స్ వారీగా వాటి సాధన నిమిత్తము సమాజము లోని అన్ని వర్గాల ప్రజల సమన్వయము తో నే సాధ్యమని భావించి ఈ కార్యక్రమము స్థానికీకరించిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలుగా తెలుపుతూ, 2030 నాటికి అలాగే 2047 నాటికి సాదించాల్సిన లక్ష్యాల పై శిక్షణార్థులకు సమగ్రమైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమము లో యం.పి.డి.ఓ. భాను ప్రసాద్, తహసీల్దార్ నిర్మల ,మెడికల్ ఆఫీసర్ లీల, మండల ఇంజనీర్ రమణ, ఏఈ ( ఆర్డబ్ల్యూఎస్)రియాజ్ యం.ఇ.ఓ హేమలత ,ఐసీడీఎస్ శాంతమ్మ, థీమ్స్ వారీగా శిక్షణ ఇచ్చారు. యం.ఓ.టి. నవాజ్, వెలుగు ఎ.పి.యం,సాంబశివ,ఎ.పి.ఓ, యన్.ఆర్.జి.యస్ గౌరీ శంకర్ శిక్షణ కార్యక్రమము లో పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సుకు 23 అర్జీలు



రాయల్ జర్నలిజం (కాకుమాను) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సమస్యలపై పరిష్కార వేదికగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న నేపథ్యంలో, బుధవారం మండల పరిధిలోని గరికపాడు శివారు తెలగాయపాలెం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 23 అర్జీలు తహసిల్దార్ బి వెంకటస్వామి తెలిపారు. ఎద్దులను సత్వరమే పరిష్కరిస్తామని అద్విదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, సబ్ రిజిస్టర్ మరియు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత

## వికలాంగుల హక్కుల చట్టం జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటాం ...

## ప్రభుత్వ స్థలములో ఏర్పాటు చేయబడిన షాపుల కేటాయింపులో 5% రిజర్వేషన్....

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 18 : విభిన్న ప్రతిభావంతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఉదయం కలెక్టరేట్ లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం కలసి జ్యోతి ప్రజల్వన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి, విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో 2095 మంది దృష్టిలోపంతో, 2682 మంది వినికిడి లోపంతో, 10 వేల 452 మంది ఆర్థో విభాగాలలో మరియు 353 మంది



మానసికంగా మొత్తం 15 వేల 582 మంది సదరం ధ్రువీకరణ పత్రాలు పొంది ఉన్నారని, వీరు రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్లు పొందుతున్నారన్నారు. వీరికి వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయని అన్నారు. అవసరమైన వారికి పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన వికలాంగుల హక్కుల చట్టం జిల్లాలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలు మరియు పంచాయతీలలో ప్రభుత్వ స్థలములో ఏర్పాటు చేయబడిన షాపుల కేటాయింపులో 5% రిజర్వేషన్ అవకాశం కల్పిస్తున్నామని అన్నారు. వీరి సమస్యల పరిష్కారం కొరకు నెలలో మూడో శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రీవెన్స్ కు వచ్చేందుకు జిల్లా నలుమూలల నుండి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. గ్రీవెన్స్ కు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా స్వచ్ఛంద సంఘాల యొక్క సహకారంతో వీల్ చైర్స్ ఏర్పాటు చేసి వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని,వారికి భోజన ఏర్పాట్లు కూడా చేయాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులకు ఆయన సూచించారు. అలాగే జిల్లాలో వీరికి ప్రభుత్వ ఉద్యోగాలలో 100% రిజర్వేషన్ అమలు అయ్యేలా ప్రత్యేక నియామక ప్రక్రియను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో నియామకమునకు 52 సంవత్సరముల వరకు వయసు సడలింపు కలదని ఆయన తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన రంగాల్లో శిక్షణ ఇవ్వడం తో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నడవలేని దివ్యాంగ విద్యా ర్థులకు వీల్ చైర్ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.సొంత స్థలం కలిగి ఇల్లు లేని వారికి గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. అలాగే జీవితంలో స్థిర పడేలా ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల వారి సమస్యలను తెలుపుకునేందుకుగాను ప్రతివారం మూడు రోజులు ప్రకాశం జిల్లా, విన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు మరియు వారి సిబ్బంది బాపట్లలోనే ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల్లో వీరికి ఔట్సోర్సింగ్ ద్వారా నియామకం కల్పించాలని అందుకు ఉత్తర్వులు తయారు చేయాలని ప్రకాశం జిల్లా, సహాయ సంచాలకుల వారికి జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు. అధికారుల ప్రసంగాలను వినికిడి లోపం గల విద్యార్థినీ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠశాల



ఉపాధ్యాయురాలిచే సైగల ద్వారా అర్థమయ్యే విధంగా తెలియజేయుటకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకో వడం జరిగింది. జిల్లా అదనపు సూపరిం టెండె ంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ద్వారా విభిన్న ప్రతిభావ ంతులకు ఏమైనా సమ స్యలు ఉన్న యెడల వాటిని సత్వరమే పరిష్కరి ంచుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ, అంగవైకల్యం అనేది మీ శరీరానికే గాని, మీ



మనస్సుకు, ప్రతిభకు కాదని, నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్దేసించుకొని ఆ లక్ష్య సాధన వైపు అడుగులు వేయాలని అన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రణవ్ మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతులకు వారి ప్రతిభ మేరకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కల్పిన చేయుటలో కృషి చేస్తున్నామని తెలిపారు. తొలుత జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి అర్చన, జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమ ంలో ప్రభుత్వ బధిరుల పాఠశాల బాపట్ల,శ్రీ చైతన్య వెల్ఫేర్ సొసైటీ బదిరుల పాఠశాల, అద్దంకి మరియు శ్రీ నాగుబడి రంగయ్య అచ్చమ్మ బధిరుల ఉన్నత పాఠశాల పర్చూరు, వివిధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు గోగిన ఆదిశేషు, కంది వెంకట్ రెడ్డి,మోహన్ రెడ్డి, ఆర్థోపెడిక్ శివాజీ,నటరాజ్ తదితరులు పాల్గొని ప్రసంగిం చారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ,విద్యార్థులకు ఆయన బహుమతి ప్రధానం చేశారు. అనంతరం విభిన్న ప్రతిభావంతులకు టచ్ ఫోన్లు, మూడు చక్రాల సైకిళ్లను జిల్లా కలెక్టర్ అందజేసారు.

# ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత బడేటి బుజ్జి

## ఫ్లాష్ టీం సభ్యులతో బ్రోచర్లను ఆవిష్క రించిన ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు సిటి,రాయల్ జర్నలిజం ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులో నూతనంగా ఏర్పాటు చేస్తోన్న ఆయన కాంస్య విగ్రహావిష్కరణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు నియోజకవర్గ అభివృద్ధిలో, ప్రజా సంక్షేమంలో తనదైన పాలనతో ముందుకెళ్లిన ఏలూరు మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి 5వ వర్థంతిని పురస్కరించుకుని ఆయన స్మారకార్థం ఏలూరు జెడ్పి సెంటర్‌లో స్మరణ క్షేత్రం పేరుతో బడేటి బుజ్జి కాంస్య విగ్రహ ఏర్పాటు పనులు ఫ్లాష్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను సైతం సిద్ధం చేశారు. సన్నిహితుడా సలామ్ అనే పేరుతో చేపట్టిన కార్యక్రమ బ్రోచర్లను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి బుధవారం ఆవిష్కరించారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, బడేటి అభిమానులు, ఫ్లాష్ టీం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బడేటి చంటి బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏలూరు ఎమ్మెల్యేగా తన సోదరులు బడేటి బుజ్జి చేసిన అభివృద్ధిని, చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రజల గుండెల్లో ఆయన సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఫ్లాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తోన్న బడేటి బుజ్జి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈ నెల 26వ తేదీన నిర్వహిం చనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆవిష్కరణను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు, బడేటి అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు



చోడే వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, టిడిపి నాయకులు ఎమ్మార్డీ బలరాం, పెద్దిబోయిన శివప్రసాద్, ఇసుకపల్లి తాతారావు, బాబాజీ, పూజారి నిరంజన్, దాసరి ఆంజనేయులు, నెరుసు గంగరాజు, ఆర్నేపల్లి తిరుపతి, దాకారపు రాజేశ్వరరావు, బొద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు, తవ్వా అరుణ కుమారి పాల్గొన్నారు.

# అదనపు కట్నం కోసం వేధింపుల కేసు నమోదు

రామసముద్రం. డిసెంబర్ 18 రాయల్ జర్నలిజం. మండలం అదనపు కట్నం కోసం ఏది ఇచ్చినందుకు కేసు నమోదు పోలీసుల కథనం మేరకు బుధవారం చొక్కాడ్లపల్లి పంచాయతీ పురాండ్లపల్లి గ్రామానికి చెందిన వెంకటరమణ కుమార్తె అనురాధను 2021 లో పుంగనూరు మండలం కొండం దొడ్డి కి చెందిన గంగాధర అను అతనికి వివాహం చేశారు. వారికి ఇద్దరు పిల్లలు గంగాధర



అతని కుటుంబీకులు గత కొంతకాలంగా అదనపు కట్నం కొరకు అనురాధాను వేధించినందున రామసముద్రం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దీనిపైన కేసు నమోదు అలాగే మండలంలోని కెసిపల్లి పంచాయతీ గుంత ఎంబడి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి రావును స్థలం విషయంగా దౌర్జన్యం చేసి కొట్టినందున అచ్యుతరావు,మంగమ్మ,శరత్, భరత్ నాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామసముద్రం ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు.

# యమ్.యమ్. గ్రాండ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి



రాయల్ జర్నలిజం రాయచోటి డిసెంబర్ 18: అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం సంబేపల్లి పట్టణంలోని కడప చిత్తూర్ హైవే రోడ్డు నందు ఎంఎం గ్రాండ్ రెస్టారెంట్ ను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం ఉదయం 8 గంటలకు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అతి తక్కువ రేట్లతో మంచి ఆహారాన్ని ఎం ఎం గ్రాండ్ రెస్టారెంట్ అందిస్తుందని ఆయన తెలిపారు ప్రజలకు ఎల్లప్పుడూ మంచి ఆహారాన్ని అతి తక్కువ రేట్లతో గ్రామీణ ప్రాంత ప్రజలకు పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ మేనేజర్ మదనపల్లి నాగేశ్వరరావు ఆయన ధర్మపత్ని మదనపల్లి నాగ సునీత నమిత న్యూస్ రాయచోటి పట్టణ పాత్రికేయులు విజయనగరం ఆంజనేయులు చిన్నమండెం పాత్రికేయులు సూర్య పత్రిక విజయనగరం రామకృష్ణ సంబేపల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వర్ నాయుడు కాటిమాయికుంట తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 30 కోట్లతో నూజివీడు మార్కెట్ యార్డ్ అభివృద్ధి

## నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెరిగేలా నాణ్యమైన దిగుబడికి రైతులు కృషి చేయాలి

## రైతులు మామిడి నాణ్యత పెంచితే ఎయిర్ కార్గో సేవలు కూడా అందుబాటులోకి తెస్తాం-రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి

ఏలూరు/ నూజివీడు, డిసెంబర్, 18: నూజివీడు మామిడి కి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్థానిక మార్కెట్ యార్డులో బుధవారం మార్కెట్ యార్డులో మామిడి మార్కెట్ సౌకర్యాల ఏర్పాటుపై రైతులు, వ్యాపారస్తులు , అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పధకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు భీమా పధకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెంచేందుకు నాణ్యమైన మామిడి పంట కు రైతులు కృషి చేయాలనీ మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఈ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియోగించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు. నాణ్యమైన మామిడి దిగుబడికి తీసుకోవలసిన అవసరమైన చర్యలు, రైతులకు అవగాహన కలిగించేందుకు ఉద్యానవన, మార్కెటింగ్, మామిడి పరిశోధన శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి కమిటీ నియమించి, మామిడి పంటకు అనుకూలమైన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం

# విలీన గ్రామాల సమస్యపై వినతి పత్రం: ఎమ్మెల్యే బత్తుల



సీతానగరం (,రాయల్ జర్నలిజం )ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురపాలక అలాగే పట్టణాభివృద్ధి శాఖా పొంగూరు నారాయణ తో బుధవారం భేటీ అయి రాజానగరం నియోజకవర్గానికి చెందిన విలీన గ్రామాల సమస్యలపై వినతి పత్రాలను అందజేసిన రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ . ఈ భేటీలో భాగంగా ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గంలో ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిపించి , కేంద్ర నిధులు మంజూరయ్యే కు సహకరించాలని కోరడం జరిగింది.అదే విధంగా రాజానగరం నియోజకవర్గంలో గ్రామాల విలీనం ప్రక్రియను నిలిపివేయాలని కోరడమైనది.రాజానగరం మండలం లాలాచెరువు, దివాన్ చెరువు పంచాయతీలను రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నప్పటికీ తగిన సదుపాయాలు లేక అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఈ పంచాయతీలలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అందించే మౌలిక సదుపాయాలను అందించాలని మంత్రి ని కోరడమైనది.

# నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంప్

## మందులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బడేటిచంటి, కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు



ఏలూరు సిటి,,రాయల్ జర్నలిజం రి: అన్ని రకాల వ్యాధులకు హోమియోపతి వైద్యం శాశ్వత పరిష్కారం ఇస్తుందని శాసనసభ్యులు బడేటి చంటి అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో బుధవారం జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ కేర్ హోమియో వైద్య బృందం చే ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ చర్మ సమస్యలు,కీళ్ల నొప్పులు,శ్వాస సమస్యలు, థైరాయిడ్,లివర్ సమస్యలు కిడ్నీ సమస్యలు మైగ్రేన్,తలనొప్పి,షుగర్ వ్యాధి మొదలగు సమస్యలకు హోమియో వైద్యం శాశ్వత పరిష్కారాన్ని ఇస్తుందన్నారు.అయితే హోమియో వైద్యం ద్వారా వ్యాధి స్పీడ్ గా కాకుండా కొంత సమయం తీసుకుంటుంది అన్నారు.శాస్త్ర చికిత్స చేయవలసిన వ్యాధులకు కూడా శస్త్ర చికిత్స అవసరం లేకుండా హోమియోపతిలో వైద్యం ఉందన్నారు. మున్సిపల్ సిబ్బంది పని ఒత్తిడితో ఉంటారని వారి కొరకు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అయితే నగర ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈకార్యక్రమ ంలో మున్సిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్,మాజీ డిప్యూటీ మేయర్, కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, అదనపు కమిషనర్ జి.చంద్రయ్య, కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు,వంకదారు ప్రవీణ్, షబ్బనబ్బన శ్రీనివాసరావు, గునుపూడి శ్రీనివాసరావు, బత్తిన విజయ్ కుమార్,దేవ రకొండ శ్రీనివాసరావు,నున్న కిషోర్,పాము శామ్యూల్,దారపు తేజ, తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ కేర్ హాస్పిటల్ ఏలూరు బ్రాంచ్ మేనేజర్ ఎం.సుష్మ ఆధ్వర్యంలో డాక్టర్ అజయ్ బాబు,డాక్టర్ ప్రసాద్, ఫార్మసిస్టులు వైద్య సేవలు అందిం చారు. వైద్య సేవలు పొందిన వారికి బడేటి రాధాకృష్ణయ్య, కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# గడచిన ఐదేళ్లు అరాచక పాలనే


- దౌర్జన్యాలు... అక్రమాలు... అకృత్యాలే
- గంజాయి నిర్మూలన లేదు... నేరాల నియంత్రణ లేదు
- అలాంటివి జరిగితే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు
- ఈగల్ అండ్ షీ టీమ్స్ వస్తాయి... వారి బరతం పడతాయి
- మీ భద్రత... మా బాధ్యత కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం ,రాయల్ జర్నలిజం :గత ఐదేళ్ల వైకాపా పాలనలో చాలా గడ్డు రోజులు గడిచాయని, దౌర్జన్యాలు... అక్రమాలు... అకృత్యాలు మాత్రమే జరిగాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక ఎస్‌కెవీటీ డిగ్రీ కళాశాలలో పోలీసు, ఈగల్ టీం, అలాగే షీ టీమ్స్ వారి ఆధ్వర్యంలో మీ భద్రత %-% మా బాధ్యత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల రక్షణ, మత్తు పదార్థాల వాడకం వల్ల వచ్చే నష్టాలు వంటి విషయాల మీద విద్యార్థుల్లో సరైన అవగాహన తీసుకురావాలనే సదుద్దేశంతోనే తాము ఈరోజు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలు ఎటువంటి పరిస్థితులు మన ప్రాంతంలో ఉన్నాయో ప్రతి ఒక్కరికి తెలుసని... మహిళలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందన్నారు. మత్తుకు బానిసల్కె బెదిరించేవాళ్లు... గంజాయి... బ్లేడు బ్యాచులు చెలరేగిపోయాయన్నారు. కల్చరల్ క్యాపిటల్‌గా ఉన్న రాజమండ్రిని క్రైమ్ క్యాపిటల్గా గత పాలకులు మార్చేశారని మండి పడ్డారు. గత ఐదు సంవత్సరాల కాలానికి గడిచిన 5 నెలలకి చాలా మార్పులు జరిగాయన్నారు. మీ భద్రత - మా బాధ్యత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి యువతులు, మహిళల్లో ధ్కెర్యం నింపామన్నారు. గత ప్రభుత్వంలో ఏద్కెతే అన్యాయాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, అకృత్యాలు జరిగాయో... వాటి నుంచి రాజమండ్రి ప్రజలకు రక్షణ కల్పించడానికి. అలాగే మహిళలపై అప్పటికి విజృంభిస్తున్న గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్ ఆగడాలను అరికట్టడానికి చర్యలు తీసుకున్నామన్నారు. గత పాలకుల వల్ల గడిచిన ఐదు సంవత్సరాలలో విద్యార్థుల పాస్ పర్సంటేజ్ గణనీయంగా తగ్గి మత్తు పదార్థాలకు అడిక్షన్ అయ్యే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు స్వార్థపూరిత ఆలోచనలతో యువతను మత్తుకు బానిస చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ప్రశ్నించకుండా ప్రయత్నించారని ఆరోపించారు. తాను ఎన్నికల ముందు చెప్పినట్టుగా రాజమండ్రికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నానని, చెప్పిన విధంగా ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నింటినీ క్లీన్ చేసి వెళుతున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. రాజమండ్రిలో కొత్తగా పరిశ్రమలు రానున్నాయని, అందరికీ ఉపాధి లభించేలా తన వంతు కృషి చేస్తున్నానని, వచ్చే 6 నెలల్లో దాని ఫలితాలు వస్తాయని, గత 5 ఏళ్లో రాజమండ్రిలో జరగని అభివృద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాట్కో ఉత్పత్తులు మార్కెట్లోకి విడుదల

## రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు



రాజమహేంద్రవరం ,రాయల్ జర్నలిజం : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాట్కో క్రాప్ హెల్త్ సైనన్స్ వారి నూతన ఉత్పాదనలు ఇటీవల మార్కెట్లోకి విడుదల చేశారు. రాజమహేంద్రవరం లోని హెూటల్ మంజీరా లో అంతర్జాతీయ ప్రమాణాలతో అధునాతన సాంకేతిక పరిశోధనతో రూపొందించబడిన నూతన ఉత్పాదనలు' 'గ్లాంజ్" మరియు "బోస్ నెట్" శిలీంద్ర నాసీనులు "నాట్ నెక్ట్" పురుగుల మందు మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ చేబియం మాట్లాడుతూ సమర్థవంతమైన వ్యాధి నివారణ రకరకాల ఉత్పాదనలను తమ కంపెనీ ఆవిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో ప్రముఖ కంపెనీగా పేరుపొందిన నాట్కో రైతులను మరింత శక్తివంతులుగా చేసే వినూత్న ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి పంట ఉత్పదనను పెంచడానికి కట్టుబడి ఉంటామని మాట ఇచ్చారు. వాతావరణం లో మార్పులు చీడ పీడల నిరోధకత స్థిరమైన పద్ధతుల ఆవశ్యకతతో సహా ప్రస్తుతం వ్యవసాయ పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా గుర్తించామని ఇందుకుగాను అత్యంత ప్రభావవంతమైన రసాయన మరియు జీవ సంబంధమైన పెస్ట్ మేనేజ్మెంట్ పరిష్కారం యొక్క సమగ్ర శ్రేణిని అందించడానికి తన సాధనాలను అందించడం ద్వారా పర్యావరణ పరంగా బాధ్యతాయుతమైన పద్ధతులను ప్రోత్సహిస్తూ ఉత్పాదకతను పెంపొందించాలని ఆశయంతో రైతులను మరింతగా ఆదుకోవాలని తమ సంస్థ లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. కాటుకు తెగులు మరియు గోధుమ రంగు మచ్చ నివారణకు టమాటాల్లో వచ్చే ఆకు మూడు తెగులు నివారణకు మచ్చ తెగులు నివారణకు మిరపలో పచ్చ బూడిద తెగులు అల్టనేరియా ఆకుమచ్చ తెగులు ప్రత్తిలో వచ్చే తెగులు నివారణకు తమ ఉత్పాదన అయిన గ్లాంజ్ సమర్థవంతంగా పనిచేస్తుందని తెలియజేశారు. ఇక బోస్ నెట్ విషయానికి వస్తే వివిధ రకాల పంటలలో వచ్చే బూడిద తెగులు మరియు మచ్చల తెగులు నివారిస్తుందని అదే విధంగా నాట్ నెక్ట్ వివిధ రకాల పంటలలో వచ్చే కాయ తొలిచు పురుగు నల్లి వాటిని నివారిస్తుందని అన్నారు. అంతేకాకుండా వ్యాధికారక క్రిములతో ప్రతిఘటన అభివృద్ధి ప్రమాదాన్ని తగ్గించడానికి గ్లాంజ్ వ్యూహాలను కలిగి ఉంటుందని ఆ పంటకు దీర్ఘకాలిక సామర్థ్యాన్ని అందిస్తుందని తెలియజేశారు. ఈ రసాయనాలు అధిక దిగుబడి మరియు ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలను మెరుగుపరచడానికి దోహదపడుతుందని అన్నారు. వ్యవసాయంలో స్థిరమైన భవిష్యత్తు కోసం తాము నిరంతరం ప్రయత్నిస్తున్నామని సరైన పరిష్కారాలతో రైతులకు ఒక స్థితి స్థాపకమైన వ్యవసాయ దృశ్యాన్ని తమ సంస్థ పెంపొందించగల దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేల్స్ అండ్ మార్కెటింగ్ హెడ్ నరసయ్య, సౌత్ సేల్స్ మార్కెటింగ్ జెడ్ ఎం మాల కొండయ్య, ఏపీ సేల్స్ అండ్ మార్కెటింగ్ అజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు




# వైసీపీని వీడిన పంచాయితీ వార్డు మెంబర్లు



మండపేట (,రాయల్ జర్నలిజం ) రాయవరం మండలం చెల్లూరు గ్రామపంచాయితీ వార్డు మెంబర్లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.4వ వార్డు పంచాయితీ సభ్యులు లంకలపల్లి సూర్యకుమారి శ్రీనివాస్, 7వ వార్డు మెంబరు దొండపాటి మేరికమల లక్ష్మణరావు, 10వ వార్డు మెంబరు బొక్కా సత్యనారాయణ, 15వ వార్డు మెంబరు కుమారి కురుపూడి లీలాదేవి లు వైసీపీకి రాజీనామా చేశారు . చెల్లూరు టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు చుండ్రు రాజు ఆధ్వర్యంలో బుధవారం మండపేట తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశంపార్టీలోకి చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే వేగుళ్ళ టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం చెల్లూరు గ్రామానికి చెందిన కురుపూడి రాజు కు జ్యోతిష్య శిరోమణి అవార్డు వచ్చిన సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళ ఆయన్ను దుశ్శాలువాతో సత్కరించి, అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవు శ్రీను, మోరంపూడి రాజ్ కుమార్, కొప్పిశెట్టి సత్యనారాయణ (డ్రైవర్ శ్రీను), కురుపూడి నాగరాజు, దార్ల రమేష్, కాదా శ్రీను, బవిరిశెట్టి అప్పారావు, పసల విధ్యాధర్, కొమ్ము సత్తిబాబు, తదితర్లు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అమ్మవారి ఆలయ శంకుస్థాపనఃపాల్గొన్న బత్తుల



సీతానగరం (,రాయల్ జర్నలిజం )మండలం మునికూడలి గ్రామంలో నూతనంగా నిర్మించబోయే శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి .ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగు దేశం,బిజెపిపార్టీనాయకులు,కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దందాల లిస్ట్ లెక్కలేనంత ఉంది

## మార్గాని భరత్ కామెంట్స్



రాజమహేంద్రవరం ,రాయల్ జర్నలిజం :కోటిలింగాల ఘాట్ నుండి ఫోర్త్ బ్రిడ్జి వరకు ఉన్న 15 ర్యాంపుల్లో డ్రెడ్జింగ్ చేసి 800 లారీలు ప్రతిరోజు అక్రమంగా తరలిస్తున్నారనిఇక్కడ ఎమ్మెల్యే గారి మామూలు వసూలవుతుంది అని లారీకి 8500 వసూలు చేస్తున్నారని మాజీ ఏం.పి.భరత్ రామ్ ఆరోపించారు.స్థానిక ఈవిఎం ఎమ్మెల్యేకు వాసు కు రోజుకు ఈ ర్యాంపుల ద్వారా 24 లక్షలు రూపాయలు ఆదాయం వస్తుందనడానికి కావలసిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని అన్నారు.ఆనంద నగర్ , క్వారీ ప్రాంతాల్లో పేకాట క్లబ్బులు స్థానిక ఎమ్మెల్యే నిర్వహిస్తున్నారని ఇటువంటి ఎమ్మెల్యే అసెంబ్లీలో భూకబ్జాలు గురించి మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు.ఎమ్మెల్యే వెనకాల తిరిగే వ్యక్తులు అనేక చోట్ల భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఇసుక నుంచి వచ్చే డబ్బులు లెక్క పెట్టలేక స్థానిక ఎమ్మెల్యే మూడు కరెన్సీ లెక్కించే మిషన్లు కొనుగోలు చేశారట అని తెలిపారు.సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు కంకణం కట్టుకున్న పవన్ కళ్యాణ్ నియోజకవర్గం లోని అతిపెద్ద స్లాటర్ హౌస్ ఉంది అని రోజుకు రెండు మూడు వందల గోవులు అక్కడ హతమైపోతున్నాయని వాటి నిర్వాహకుడు రాజమండ్రి ఈవీఎం ఎమ్మెల్యే అనుచరుడే అని ఇదంతా కూటమి అరాచకాలు కాదా అంటూ ప్రశ్నించారు.

# ఏపీ హైకోర్టులో లెస్బియన్ భాగస్వామిని తండ్రి నిర్బంధించారని యువతి పిటిషన్.. కీలక తీర్పు




అమరావతి : ఏపీ హైకోర్టులో ఓ యువతి హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. తన లెస్బియన్ భాగస్వామిని ఆమె తండ్రి నిర్బంధించారంటూ కోర్టును ఆశ్రయించారు. దీంతో పోలీసులు ఆ యువతిని కోర్టుకు తీసుకొచ్చారు.. ఈ మేరు ఇద్దరు న్యాయమూర్తులు ఆమెతో మాట్లాడారు. ఆ యువతి మేజర్ కావడంతో హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. ఈమేరకు హెబియస్ పిటిషన్‌ను కూడా కోర్టు మూసివేసింది.ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ చర్చనీయాం శమైంది. విజయవాడకు చెందిన ఓ యువతి.. తన లెస్బియన్ భాగస్వామిని ఆమె తండ్రి అక్రమంగా నిర్బంధించారంటూ హైకోర్టును ఆశ్రయించారు. తాము లెస్బియన్ భాగస్వాములుగా ఏడాదికి పైగా సహజీవనం చేస్తున్నామని యువతి హైకోర్టుకు తెలిపింది. ఈ మేరకు తన లెస్బియన్ భాగస్వామిగా ఉన్న యువతిని.. ఆమె తండ్రి అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. యువతి తండ్రి విజయవాడలోని కృష్ణలంకలో ఉంటున్నారని కోర్టుకు తెలిపారు.. అందుకే తాను యువతి నిర్బంధంపై హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశానని తెలిపారు.ఈ మేరకు ఈ హెబియస్ కార్పస్ పిటిషనర్ దాఖలు చేసిన యువతి తరఫున సీనియర్ లాయర్ జడ శ్రావణ్‌కుమార్ హైకోర్టులో వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. లెస్బియన్ సంబంధం చట్టబద్ధమేనని కోర్టుకు వివరించారు. అక్రమంగా నిర్బంధించిన యువతి మేజర్.. అయినా సరే ఆమెను తండ్రి బయటకు రాకుండా చేయడం చట్ట విరుద్ధమని వాదించారు. ఈ హెబియస్ కార్పస్ పిటిషన్‌లో ప్రతివాదిగా ఉన్న యువతి తండ్రికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ధర్మాసనం నోటీసులు కూడా జారీ చేసింది. నోటీసులు పంపించిన అడ్రస్‌లో ఎవరూ లేకపోవడంతో అవి మళ్లీ వెనక్కు వచ్చేశాయి.ఈ క్రమంలో హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణలో భాగంగా.. ఆ యువతిని తమ ముందు హాజరుపరచాలని హైకోర్టు ధర్మాసనం పోలీసుల్ని ఆదేశించింది. ఈ మేరకు పోలీసులు మంగళవారం ఆమెను హైకోర్టు ముందు హాజరుపరచగా.. ఆ యువతితో న్యాయమూర్తులు తమ ఛాంబర్‌లో మాట్లాడారు. ఆ యువతి మేజర్ కాబట్టి.. ఆమెకు ఇష్టానికి తగిన విధంగా నడుచుకునే వెసులుబాటు ఉందని జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావుతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించిం ది. ఆ యువతికి నిర్ణయాలు తీసుకునే హక్కు ఆమెకు ఉంటుందని గుర్తు చేసింది. ఇకపై తండ్రి ఆ యువతి విషయంలో జోక్యం చేసుకోకూడదని.. ఈ విషయంలో ఆయన్ను నిలువరించాలని పోలీసులకు క్లారిటీ ఇచ్చింది. ఏపీ హైకోర్టు ధర్మాసనం తీర్పు చెప్పి.. ఈ పిటిషన్‌పై విచారణను మూసివేసింది.

# ఏపీలో 1969 నుంచి 1990 టెన్త్ పాసయ్యారా.. మీకో ముఖ్యగమనిక, ప్రభుత్వం తీపికబురు

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పదో తరగతి సర్టిఫికెట్లు ఇక నుంచి ఆన్లైన్ ద్వారా అందుబాటులో తీసుకొస్తున్నారు. 1969-1990 సంవత్సరాల మధ్య ఉన్న సర్టిఫికెట్ల డిజిటైజేషన్ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాదు 1991-2003 సంవత్సరాల మధ్య ఉన్న సర్టిఫికెట్లను కూడా డిజిటైజ్ చేయనుంది ప్రభుత్వం. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదో తరగతి సర్టిఫికేట్‌లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై సర్టిఫికేట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. 1969 నుంచి 1990 వరకు.. అంటే 50, 60 ఏళ్ల క్రితం సర్టిఫికేట్లు కూడా అందుబాటులోకి రాబోతున్నాయి. ఇకపై వారు డిజిలాకర్ నుంచి ఈజీగా సర్టిఫికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది ప్రభుత్వం. గతంలోనే 2004 నుంచి 2024 వరకు టెన్త్ సర్టిఫికేట్లను డిజిటైజ్ చేసిన ప్రభుత్వం.. తాజాగా 1969 నుంచి 1990 వరకు సర్టిఫికేట్లను డిజిటైజ్ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం ఆదేశాలతో ఏపీటీఎస్ (ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్) ఈ సర్టిఫికేట్లను డిజిటైజ్ చేసే బాధ్యతల్ని తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఈ డిజిటైజ్ ప్రక్రియ కోసం రూ.1.68 కోట్లు కేటాయించింది. ఈ సర్టిఫికెట్లను డిజిటైజ్ చేసిన తర్వాత.. ఆ డేటాను డిజిలాకర్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. ఆ తర్వాత డిజిలాకర్ నుంచి సర్టిఫికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఒకవేళ ఈ సర్టిఫికెట్లలో ఏవైనా పొరపాట్లు ఉంటే కనుక రెండేళ్ల పాటూ ఉచితంగా సవరణలు చేసుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 1969 నుంచి 1990 వరకు సర్టిఫికెట్లను డిజిటైజ్ చేస్తుండగా.. కొద్ది రోజుల తర్వాత 1991 నుంచి 2003 వరకు కూడా సర్టిఫికెట్లు డిజిటైజ్ చేయనున్నారు.ప్రతి ఒక్కరికి టెన్త్ క్లాస్ సర్టిఫికెట్ చాలా కీలకమైనది.. అయితే 50, 60 ఏళ్ల క్రితం చదువుకున్న వారి సర్టిఫికెట్ల విషయంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.. టెన్త్ సర్టిఫికెట్లను డిజిలాకర్‌లో అందుబాటులో ఉంచుతున్నారు. కొంతమంది ఒరిజనల్ సర్టిఫికెట్లు పోగొట్టుకుని.. డూప్లికేట్ సర్టిఫికెట్లు తీసుకునే వరకు ఇబ్బందులు వచ్చేవి. ఏవైనా ఉద్యోగాలు, ఇతర దరఖాస్తులు, అడ్మిషన్ల విషయంలో సమస్యలు ఎదురయ్యేవి.. ఇప్పుడు ప్రభుత్వ డిజిలాకర్ సదుపాయం కల్పిస్తుం డటంతో ఆ ఇబ్బందులు తొలగిపోతాయంటున్నారు. డిజిలాకర్ నుంచి ఈజీగా సర్టిఫికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. సర్టిఫికెట్లు పోగొట్టుకున్నవాళ్లు వీటిని తీసుకుని డూప్లికేట్ పొందొచ్చు.మరోవైపు ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ బోర్డను పునర్ వ్యవస్థీకరిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ మరకు ఇంటర్ బోర్డుకు సంబంధించి సంబంధితశాఖ మంత్రి ఛైర్మన్‌గా, పాఠశాల విద్య కార్యదర్శి వైస్ ఛైర్మన్‌గా ఉంటారు. విద్యాశాఖలో పలువురు అధికారులు ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉంటారు. ఆంధ్రా యూనివర్శిటీ, ఆచర్యా నాగార్జున యూనివర్శిటీ, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ, పద్మావతి మహిళా యూనివర్సిటీల వీసీలను నామినెటెడ్ సభ్యులుగా ఉన్నారు. ఆరుగురు ప్రిన్సిపాళ్లను కాలేజీల విభాగంలో ఉంటారు. ఈ బోర్డు కాలవ్యవధి మూడేళ్లని ఉత్తర్వులు పేర్కొన్నారు.

# ఏపీలో స్కూల్ విద్యార్థులకు శుభవార్త.. సంక్రాంతి తర్వాత పక్కా, ఇకపై సరికొత్తగా!

అమరావతి : ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం మెనూను ప్రభుత్వం నాలుగు జోన్లుగా మార్చిన సంగతి తెలిసిందే. ఈ మెనూ ప్రాంతాల వారీగా విద్యార్థుల ఆహారపు అలవాట్లను బట్టి మార్పులతో రూపొందించారు. ఈ నాలుగు జోన్లలో కొత్త మెనూ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్కూల్ విద్యార్థులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' మెనూను ఫైనల్ చేసింది. ఇకపై మధ్యాహ్న భోజనం మెనూలు జోన్లవారీగా అందిస్తారు. ఈ మేరకు ఆయా జిల్లాలలో విద్యార్థుల ఆహారపు అలవాట్లు, అక్కడ తినే ఫుడ్‌ను బట్టి నాలుగు జోన్లుగా మెనూను ఫైనల్ చేశారు. ఈ మధ్యాహ్న భోజనం మెనూలో విద్యార్థులకు పోషకాలు అందేలా ప్లాన్ చపేశారు.ఈ నాలుగు జోన్లలో కొత్త మెనూను.. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేయనున్నారు. అయితే ప్రతి వారంలో మంగళవారం రోజు మాత్రం అధికారులు రెండు మెనూలను తయార చేశారు. ఆయా జిల్లాల్లో విద్యార్థుల ఆసక్తిని బట్టి ఏదో ఒకదాన్ని మెనూలో చేరుస్తారు. ప్రభుత్వం రూపొందించిన నాలుగు జోన్‌లు ఇలా ఉన్నాయి. జోన్-1లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా, విజయనగరం జిల్లా, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయి. జోన్-2లో తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలు వస్తాయి. జోన్-3లో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు ఉన్నాయి. జోన్-4లో చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలను చేర్చారు. నాలుగు జోన్లలో మెనూ వివరాలు కింది విధంగా ఉన్నాయి.



జోన్-1 ( శ్రీకాకుళం జిల్లా, విజయనగరం జిల్లా, విశాఖపట్నం జిల్లా)
సోమవారం-అన్నం, ఆకుకూరతో పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ
మంగళవారం-అన్నం, గుడ్డుకూర, పప్పు, రసం, రాగిజావ
బుధవారం-వెజ్ పలావ్, బంగాళాదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, చిక్కీ
గురువారం-అన్నం, సాంబారు, గుడ్డుకూర, రాగిజావ
శుక్రవారం-పులిహోర, చట్నీ (గోంగూర, కూరగాయలు), ఉడికించిన గుడ్డు, చిక్కీ
శనివారం-తెల్ల అన్నం, కూరగాయల కూర, రసం, రాగిజావ, స్వీట్ పొంగల్

జోన్-2 (తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమగోదావరి జిల్లా, కృష్ణా జిల్లా)
సోమవారం-అన్నం, ఆకుకూరతో పప్పు, గుడ్డు ఫ్రై, చిక్కీ
మంగళవారం-పులిహోర, చట్నీ, ఉడికించిన గుడ్డు, రాగిజావ
బుధవారం-అన్నం, కూరగాయల కూర, గుడ్డు ఫ్రై, చిక్కీ
గురువారం-వెజ్‌రైస్/పలావ్, బంగాళాదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, రాగిజావ
శుక్రవారం-అన్నం, ఆకుకూరతో పప్పు, గుడ్డు ఫ్రై, చిక్కీ
శనివారం-అన్నం, కూరగాయల కూర, స్వీట్ పొంగల్, రాగిజావ

జోన్-3 (గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లా)
సోమవారం-అన్నం, సాంబారు, గుడ్డు ఫ్రై, చిక్కీ
మంగళవారం-పులిహోర, టమాటా/పుదీన చట్నీ, గుడ్డు ఫ్రై, రాగిజావ
బుధవారం-అన్నం, 4 కూరగాయలతో కూర, గుడ్డు ఫ్రై, చిక్కీ
గురువారం-వెజిటబుల్ రైస్/పలావ్, బంగాళాదుంప కుర్మా, ఉడికించిన గుడ్డు, రాగిజావ
శుక్రవారం-అన్నం, గుడ్డుకూర, చిక్కీ
శనివారం-అన్నం, టమాటా పప్పు/పప్పుచారు, బెల్లం పొంగలి, రాగిజావ

జోన్-4 (చిత్తూరు జిల్లా, కర్నూలు జిల్లా, కడప జిల్లా, అనంతపురం జిల్లా)
సోమవారం-అన్నం, కూరగాయల కూర, ఉడికించిన గుడ్డు, చిక్కీ
మంగళవారం-పులగం/పులిహోర, పల్లీ చట్నీ, కోడిగుడ్డు ఫ్రై, రాగిజావ
బుధవారం-అన్నం, సాంబారు, ఉడికించిన గుడ్డు, చిక్కీ
గురువారం-వెజిటబుల్ రైస్, గుడ్డుకూర, రాగిజావ
శుక్రవారం-అన్నం, ఆకుకూరతో పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ
శనివారం-అన్నం, కందిపప్పు చారు, బెల్లం పొంగలి, రాగిజావ

# జనవరిలో అకౌంట్లలోకి డబ్బులు!.. ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం



అమరావతి :మత్స్యకారులకు ఏపీ ప్రభుత్వం శు భవార్త వినిపించనుంది. త్వరలోనే మత్స్యకార భరోసా విడుదల చేయనున్నారు. జనవరిలో మత్స్యకార భరోసా లబ్ధిదారులకు అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా చేప పిల్లల పంపిణి చేపట్టాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారులకు త్వరలోనే శుభవార్త వినిపించనుంది. జనవరిలో మత్స్యకార భరోసా పంపిణీ చేయనున్నట్లు తెలిసింది. మంగళవారం సచివాలయంలో ఏపీ వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జనవరిలో మత్స్యకార భరోసాను లబ్ధిదారులకు అందించాలని అధికారులను అచ్చెన్నాయుడు ఆదేశించారు. అలాగే పశువులు, గొర్రెలకు జనవరిలో టీకాలు వేయాలని ఆదేశించారు. వీటితో పాటుగా ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిన విధంగా ఆక్వా రైతులు అందరికీ విద్యుత్ రాయితీ ఇస్తామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. మత్స్యకారుల ఇంధన రాయితీ కోసం రూ.7కోట్లు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే చేప పిల్లల పంపిణీ చేపడతామని మంత్రి అచ్చెన్న తెలిపారు. పశుసంవర్ధక శాఖలో ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టాలని.. పశువుల ఆసుపత్రుల కోసం భవన నిర్మాణాలు, మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో తీర ప్రాంత అభివృద్ధికి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎమ్బ్రియో ట్రాన్స్‌ఫర్ టెక్నాలజీ పెంపొందించాలన్న మంత్రి అచ్చెన్నాయుడు.. తద్వారా మేలైన పశు జాతులను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పశువుల షెడ్ల నిర్మాణం చేపట్టడం సహా.. గడ్డి పెంపకం మరింత ఎక్కువ మంది లబ్ధిదారులకు అందించేందుకు నివేదికలు పంపాలని ఆదేశించారు.మరోవైపు సోమవారం ఏపీ సీడ్స్, మార్క్‌ఫెడ్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. ప్రతి ఏటా రబీ, ఖరీఫ్ సీజన్ల ముందు జిల్లా స్థాయిలో సాగు చేసే పంటల ఆధారంగా విత్తనాలు, ఎరువుల అంచనా నివేదిక ప్రభుత్వానికి నివేదించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏపి సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు రాయితీపై అందించే అవకాశాలు మరింత మెరుగు పరచాలని.. చిరుధాన్యాలు, తృణధాన్యాలు సాగు, వినియోగం పెంచే విధంగా విత్తన దశ నుంచే రాయితీ అందించాలని సూచించారు. అలాగే రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 35 శాతం రాయితీపై గోదాములు అద్దెకు ఇవ్వాలని అధికారులను అచ్చెన్నాయుడు ఆదేశించారు.

# తిరుమలలో ఇకపై ఈ నిబంధన తప్పనిసరి.. మంచి నిర్ణయమే, పోలీసుల సూచనలతో!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసింది.. రాష్ట్రంలో హెల్మెట్ తప్పనసిరి చేస్తూ నిబంధనను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. ఇటీవల కాలంలో హెల్మెట్ ధరించక రోడ్డు ప్రమాదంలో 667మంది చనిపోవడంపై విస్మయం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో తిరుమలలో కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని పోలీసులు సూచిస్తున్నారు. వాహనదారుల భద్రత కోసమే ఈ నిర్ణయం అంటున్నారు. ఈ క్రమంలో కొండపై హెల్మెట్‌లు ధరించాలని పోలీసులు సూచనలు చేస్తున్నారు. త్వరలోనే పూర్తి స్థాయిలో ఈ నిబంధనను అమలు చేయనున్నారు.తిరుమల వెళ్లే భక్తులతో పాటుగా కొండపై ఉండే వారికి, ప్రతిరోజూ వెళ్లేవారికి ముఖ్య గమనిక. తిరుమలలో కూడా ఇకపై కొత్త నిబంధన అమలు చేయాలని భావిస్తున్నారు. కొండపైనా బైక్‌లు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రమాదాల నివారణ కోసం తిరుమలకు వెళ్లే రెండు ఘాట్ రోడ్లలో హెల్మెట్ నిబంధన ధరించాలనే నిబంధన అమల్లో ఉంది.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్నారు. అయితే తిరుమలలో కూడా హెల్మెట్ పెట్టుకోవాలనే



నిబంధనను అమలు చేయబోతున్నారు. ఈ క్రమంలో తిరుమలలో భక్తులు, వ్యాపారులు, స్థానికులు, ఉద్యోగులకు పోలీసులు కీలక సూచనలు చేశారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి బైక్ డ్రైవ్ చేయాలని చెప్పారు. బైక్‌పై బయటకు వస్తే హెల్మెట్ పెట్టుకోవాల్సిందే అంటున్నారు.. వాహనదారుల భద్రత కోసం హెల్మెట్ ధరించమని కోరుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సూచనలతోనే హెల్మెట్ నిబంధనను అమలు చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు చెబుతున్నారు. ఇటీవల హైకోర్టు వ్యాఖ్యలతో కూడా పోలీసులు అలర్ట్ అయ్యారు.. అందుకే బైక్‌లు నడిపేవారు హెల్మెట్లు పెట్టుకోవా లని సూచిస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలకు అవకాశం ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకున్నామంటున్నారు. అందరూ ఈ విషయాన్ని గమనించాలని సూచిస్తున్నారు. ఇటీవల ఏపీ హైకోర్టు హెల్మెట్ల అంశంపై కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ద్విచక్రవాహనాలను నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్న నిబంధనను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. ఈ హెల్మెట్ల అంశాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకోవాలని.. ఎక్కువశాతం రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడంతోనే చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది. హెల్మెట్ ధరించకపోతే చలానాలు వేసి చేతులు దులుపుకోవడం కాదని.. ఒకవేళ చలానాలు కట్టకపోతే వారి విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసే అంశాలను కూడా పరిశీలచి ంచాలని కోర్టు వ్యాఖ్యానించింది. అలాగే రాష్ట్రంలో హెల్మెట్ ధరించక మూడు నెలల్లో 667మంది చనిపోవడంపై విస్మయం వ్యక్తం చేసింది హైకోర్టు. ఈ క్రమంలో పోలీసులు హెల్మెట్ నిబంధనను కఠినంగా అమలు చేయాలని భావిస్తున్నారు.

# Pesticides are poisoning the Punjab soil

Punjab's agriculture is facing a harrowing reality—its lifeblood, the soil, is being contaminated by toxic pesticide residues at alarmingly high levelsIt's time to face the disturbing truth about Punjab's agriculture—and it's a nightmare. In districts like Bathinda, Mansa, and Ludhiana, up to 60 per cent of farm soil samples are infested with toxic pesticide residues—including the deadly chemicals endosulfan and carbofuran—at levels far beyond what's even remotely safe. This isn't just a warning; it's a full-blown crisis, a ticking time bomb, the result of irresponsible, reckless pesticide and fertiliser abuse running rampant in our fields.On World Soil Day—December 5th—we're forced to confront the cold reality of a rapidly disintegrating agriculture system, while the world's been talking about "Caring for Soils: Measure, Monitor, and Manage"! The consequences of this madness are devastating. Our once fertile land is transforming into a barren wasteland, and that's only the beginning. These toxic chemicals aren't just staying in the soil. They're seeping into our food chain—contaminating every bite we take and slowly poisoning us all. But it doesn't stop there. These toxic residues are embedding themselves into our very DNA, passing down a legacy of genetic mutations to our children and grandchildren.We are breeding a future full of compromised health and genetic decay. This is a catastrophe that will echo across generations. We're not just destroying our present health; we're condemning our children to inherit the consequences of our stupidity and greed. The survival of future generations is at risk, and the clock is ticking—every moment of inaction is a moment closer to irreversible genetic damage. It's time to wake up, stop burying our heads in the sand, and confront this crisis head-on before it's too late for the survival of future generations.The Pesticide Management Bill, 2020: India's regulatory framework for pesticides, established in 1968, is woefully outdated and incapable of addressing the modern-day challenges posed by the rampant overuse of agrochemicals. Although efforts to amend this framework have been ongoing since 2008, significant gaps remain in safeguarding farmers, consumers, and the environment. The legislation—still governed by the Insecticides Act of 1968 and the Insecticides Rules of 1971—requires comprehensive reforms to address the multifaceted risks associated with pesticide overuse.The Pesticide Management Bill (PMB) 2020 was introduced to replace outdated legislation, but critical concerns must be addressed. While the bill outlines pesticide registration and licensing procedures, it must protect farmers more adequately from hazardous exposure. Statistics from Pesticide Action Network (PAN) International paint a grim picture: approximately 11,000 deaths globally are attributed to accidental pesticide poisoning annually, with India accounting for a staggering 6,600 fatalities. These numbers highlight critical deficiencies in pesticide usage protocols and safety measures.Farmers and rural communities often bear the brunt of chemical exposures, especially in agriculturally intensive regions. For instance, Punjab, which heavily depends on rice and wheat cultivation, reports alarming pesticide consumption rates. With an average usage of 77 kg/hectare, significantly above the national average of 62 kg/hectare, Punjab ranks third in India after UP and Maharashtra for pesticide consumption.A study by the Central Soil Salinity Research Institute (CSSRI) revealed that 6.74 million hectares of land in India are affected by salinity, a condition exacerbated by the overuse of agrochemicals. Persistent pesticide application has been found to reduce microbial biomass by 30-50 per cent, compromising soil fertility and diminishing the land's ability to provide essential nutrients to crops.A Call for Robust RegulationPesticides—insecticides, fungicides, or herbicides—play a vital role in modern agriculture. However, their toxic nature necessitates stringent oversight throughout their lifecycle, from production to disposal. The current regulatory framework lacks provisions for periodic review of registered pesticides based on emerging toxicological data. This oversight exposes the public to significant health risks, particularly in a country where improper handling of pesticides is widespread.Training and Awareness: A Neglected Imperative Over the past three decades, the indiscriminate use of pesticides has surged, often driven by aggressive marketing strategies that portray chemical inputs as indispensable for high crop yields.The limited scale of training initiatives highlights the need for more current efforts. Between 1994-95 and 2021-22, the Plant Protection Department of Agriculture and Farming Welfare Ministry trained only 585,000 farmers in Integrated Pest Management (IPM), a dismal figure in a nation with over 150 million farmers. According to the International Code of Conduct on Pesticide Management, governments and industry stakeholders must provide comprehensive training and information to farmers and retailers. Yet, the implementation of these guidelines still needs to be more robust. Retailers often serve as farmers' sole point of contact, and in many cases, they disseminate misleading or incomplete information. Data Collection: Bridging Critical GapsThe absence of robust data collection mechanisms further undermines India's regulatory ecosystem.The National Crime Records Bureau (NCRB) documents pesticide poisoning deaths only if they are registered as medico-legal cases, excluding countless instances of non-institutional exposure and chronic health effects. This data void impedes effective policymaking and perpetuates a lack of accountability among stakeholders.Addressing Weak Grievance Mechanisms: One of the most glaring deficiencies in India's pesticide regulation is the lack of accessible grievance redressal systems. Farmers and agricultural workers exposed to pesticides face prohibitive costs and lengthy procedures when seeking justice. Meanwhile, state governments can impose only temporary bans on hazardous pesticides, typically lasting 60 days, exposing vulnerable communities to ongoing risks.Personal Protective Equipment: A Forgotten NecessityThe Pesticide Management Bill 2020 neglects the safety of small-scale farmers, who often lack access to affordable, climate-appropriate personal protective equip-

# Nepal embraces China's BRI

Nepal's deepening ties with China through the Belt and Road Initiative (BRI) have set alarm bells ringing in New DelhiIndia has cause for extreme worry. In yet another indicator of China's growing sway over Nepal, the two are moving forward to implement Beijing's ambitious Belt and Road Initiative (BRI) in the Himalayan nation. India is not only opposed to this in principle on grounds of sovereignty but also fears it will enable China to increase its already considerable inroads into Nepal.If 2017 marked Nepal's initial step to coming on board the BRI with an MoU, the year 2024 marks a giant leap for the Himalayan nation in that direction. A framework agreement for cooperation on the BRI was signed during Nepalese PM K P Sharma Oli's visit to China in early December, apart from nine other pacts. With the strategically located Himala yan nation having become a hub for Great Powers contestation, the US too would be uneasy with the latest Beijing-Kathmandu tango. While the US had managed to get Nepal on board its own Millennium Challenge Corporation (MCC) Compact to fund Kathmandu's power and transport infrastructure, the BRI seems far broader. Kathmandu is trying to play down the framework as just a continuation of the 2017 MoU. The framework, however, underlines Kathmandu and Beijing's renewed push for the BRI, an initiative on which New Delhi harbours deep suspicions for what it perceives as China's hegemonic



ambitions through debt-trap diplomacy. Sovereignty is another major concern, with the China-Pakistan Economic Corridor (CPEC), another project under BRI, passing through Pakistan-occupied Kashmir. India is certainly worried about PM Oli-led Nepal once again moving into China's sphere of influence. The CPN-UML leader is widely seen as being pro-China, and bilateral ties with India were prickly during his previous stints as the PM. India has yet to host Oli since he took charge as PM in July this year for the fourth time, with him first heading for Beijing, in a break from the tradition of visiting New Delhi.Also, showing scant regard for New Delhi's sensitivities, the Oli government recently allowed 220 Buddhist monks from China to travel to Lumbini, the birthplace of Gautam Buddha even as the Nanhai Buddhism Shenzhen roundtable was being held in Kathmandu.Oli delivered the inaugural address at this roundtable. There were also reports the China-appointed Panchen Lama would travel to Lumbini, though it did not eventually hap pen.The Oli government's encouragement of Beijing's concerted moves to claim Buddhism as a shared heritage will not go down well with New Delhi, which has been making its efforts to build on its shared Buddhist heritage with Nepal. Kathmandu's thrust on greater economic cooperation with Beijing – the BRI is part of this endeavour – would also whittle down India's influence over Nepal. The BRI framework agreement, incidentally, also envisages the opening of branches of Chinese banks and financial institutions in Nepal. India has traditionally had deep economic linkages with Nepal, nurtured in no small measure due to reasons of geography – the two neighbours share a long and porous 1,751-km-long border.This, along with the landlocked nature of Nepal, has helped India become its largest trading partner. During the 2022-23 fiscal, bilateral trade was pegged at $8.85 billion. This included $8 billion of exports from India to Nepal, with $840 million of exports in the reverse direction. As per the Nepal Rastra Bank, India's share in Nepal's trade accounted for 64.1% in 2022-23.PM Oli sees cooperation on BRI as a means to forge closer economic ties with China, with the framework agreement resolving to deepen the economic partnership by "injecting new momentum to trade, infrastructure and connectivity cooperation". Not a single project under the BRI rubric has been executed in Nepal since the 2017 MoU. Nepal would be hoping that the 10 initial projects, including those meant to boost regional connectivity, will now see the light of day. India has its work cut out and should ensure it does not come across as overbearing. India's approach in the Kalapani-Lipulekh-Limpiyadhura border dispute, where New Delhi ignored Kathmandu's request for foreign secretary-level talks, is a case in point.It led Oli, in his earlier stint as the PM, to cock a snook at New Delhi by changing his country's map showing the disputed territories as part of Nepal. Neither did New Delhi show respect due to a close neighbour when it decided to give a quiet burial to the joint 2018 Eminent Persons Group (EPG) report, which suggested that the 1950 Treaty of Peace And Friendship be replaced with a new one?Nepal has also been unhappy with India's refusal to give overflight rights for aircraft using the Chinese-built Gautam Buddha International Airport in Lumbini.India would do well to remember that its domineering approach only serves to alienate a close neighbour further and push it into China's ever-willing embrace. India should not lose sight of its strategic imperatives.

# Congress Demands Amit Shah's Apology For Remarks On BR Ambedkar



The Congress party has accused Home Minister Amit Shah of expressing disdain for B R Ambedkar during a Rajya Sabha debate. They claim his remarks reveal deep-seated animosity from the BJP and RSS towards Ambedkar. Former Congress leader Rahul Gandhi remarked that those who adhere to Manusmriti would naturally oppose Ambedkar's ideals.Jairam Ramesh, Congress general secretary in charge of communications, shared a video clip on X of Shah's speech. In it, Shah commented, "Abhi ek fashion ho gaya hai - Ambedkar, Ambedkar, Ambedkar, Ambedkar, Ambedkar, Ambedkar. Itna naam agar bhagwan ka lete to saat janmon tak swarg mil jata." This translates to "It has become a fashion to say Ambedkar repeatedly. If they had taken God's name so many times, they would have got a place in heaven."Ramesh criticised Shah's statement as "very disgusting," asserting it demonstrates the BJP and RSS leaders' hatred for Ambedkar. He noted that these leaders are irritated even by hearing Ambedkar's name. Ramesh demanded an apology from Shah, stating that such remarks are shameful.K C Venugopal, Congress general secretary in charge of organisation, also condemned Shah's comments. He emphasised that Dr. Bhimrao Ambedkar is revered like a deity and the Constitution he drafted is sacred to millions worldwide. Venugopal questioned how Shah could speak about Ambedkar with such contempt.

Allegations Against BJP

Venugopal further alleged that the BJP's disdain for Dr. Babasaheb Ambedkar has always been evident. He claimed that Shah's statements in the Rajya Sabha confirm their dislike for Ambedkar. According to Venugopal, those who follow Manusmriti will always oppose Ambedkar's rejection of casteist ideologies.He accused the BJP of mocking India's respect for Dr. Ambedkar and suggested that those who once pretended to honour him can no longer conceal their true feelings. Venugopal argued that this reveals the BJP leadership has lost the right to speak about Ambedkar.

Shah Criticises Congress

During the Rajya Sabha session, Amit Shah criticised the Congress party, accusing them of treating the Constitution as their private domain and deceiving Parliament. He concluded a two-day debate on India's Constitution by attacking Congress for its appeasement politics.Shah claimed that Congress aimed to exceed the 50% reservation limit to provide quotas for Muslims. He questioned whether Congress supported Muslim personal law and alleged they never worked for backward classes' welfare.Shah highlighted that the BJP has already implemented a Uniform Civil Code in Uttarakhand and plans to extend it nationwide. This move is part of their broader agenda to unify civil laws across all states.

# Ready To Work With India: China Ahead Of Doval-Wang Talks

Ahead of National Security Advisor Ajit Doval-China's Foreign Minister Wang Yi's meet, Beijing has expressed its willingness to work with India to implement key agreements reached by the two sides and restore bilateral relations, according to the Chinese Foreign Ministry.It has highlighted the importance of respecting each other's core interests, fostering mutual trust through dialogue, and resolving differences with sincerity, ANI reported.Speaking to ANI, Chinese Foreign Ministry spokesperson Lin Jian said, China is ready to work with India to implement the important common understandings between the leaders of China and India, respect each other's core interests and major concerns, strengthen mutual trust through dialogue and communication, properly settle differences with sincerity and good faith, and bring bilateral relations back to the track of stable and healthy development as soon as possibleThe development comes as India's National Security Advisor Ajit Doval and China's Foreign Minister Wang Yi are set to hold the 23rd meeting of Special Representatives in Beijing on Wednesday. These high-level talks, the first since December 2019, aim to address the India-China border issues and explore solutions to ensure peace along the Line of Actual Control (LAC).The Ministry of External Affairs highlighted that discussions would focus on maintaining peace in border areas and finding a mutually acceptable resolution to the boundary dispute. External Affairs Minister S. Jaishankar recently informed Parliament that disengagement in Eastern Ladakh had been completed, with agreements achieved step-by-step, culminating in Depsang and Demchok. He reiterated that peace in border areas is essential for improving India-China relations.In October, India and China reached an agreement on patrolling arrangements along the LAC, following a standoff that began in 2020 due to Chinese military

# Namma Metro Yellow Line Launch Pushed To 2025: What's Causing The Delay?

Bengaluru's long-awaited Yellow Line Metro, connecting RV Road to Bommasandra, has been hit by yet another delay, pushing its launch to the second quarter of 2025. Despite construction finishing over a year ago and the arrival of a driverless train from China ten months back, the metro's inauguration remains elusive, leaving tech professionals in Electronic City disappointed.The primary reason for the delay is the lack of adequate train bogie sets. A crucial set from Titagarh Rail Systems Limited in Kolkata is still awaited. Reports suggest that this bogie set will leave Kolkata in December and reach Bengaluru by the end of January 2025.Currently, the first train, stationed at the Hebbagodi depot, has successfully cleared over 36 tests, including speed, braking, and signalling. However, full-scale commercial operations require at least one more train. The second train's six coaches are expected to arrive by road in January and will be assembled at the Hebbagodi depot. Meanwhile, the final train remains under construction, delaying its readiness further.The Bengaluru Metro Rail Corporation Limited (BMRCL) is gearing up for the operational launch of the Yellow Line. However, sources reveal that it could take up to three months to secure safety clearances from the Commi ssioner of Metro Rail Safety (CMRS) after the arrival of the additional train.In parallel, the metro fare revision committee, headed by retired Madras High Court Justice R. Dharani, is evaluating ticket pricing. Along with other members, retired Additional Chief Secretary E.V. Ramana Reddy and Urban Affairs official Satyendra Pal Singh, the committee recently visited Singapore and Hong Kong to study their metro fare systems. Currently, Bengaluru Metro fares range from ?10 to ?60, with smart card users enjoying a 5% discount. Speculations indicate that fares could rise by 10-15%, based on the committee's recommendations, expected to be



submitted soon.Unlike the private metro systems of Singapore and Hong Kong, which employ annual automatic fare revision models, BMRCL officials believe this approach may not suit Indian operations. Instead, they are considering adopting elements of the Delhi Metro's fare structure.The repeated delays, coupled with the possibility of fare hikes, have left commuters disheartened, particularly tech workers in the Electronic City region. Many hope the revised timeline will be met, bringing long-awaited relief to the area's congested traffic and frustrated daily commuters.


# Delhi Elections Date Expected Soon, Election Commission Holds Preparatory Meeting

With the Delhi Assembly elections impending in February next year, the Election Commission recently convened a meeting with political parties' representatives at Palika Kendra, central Delhi. This half-hour discussion, attended by notable figures such as Lok Sabha MP Bansuri Swaraj from the BJP and Rajya Sabha MP Raghav Chaddha from the AAP, touched on numerous subjects, emphasizing the importance of readiness for the forthcoming electoral battle.Delhi Elections Date Expected Soon Election Comm ission Holds Preparatory Meeting The readiness of the poll machinery in Delhi was a focal point, given the proximity of the assembly elections. This preparation underscores the Election Commission's efforts to ensure a smooth electoral process. With the assembly elections just around the corner, the political landscape in Delhi is heating up, evidenced




by the parties' strategic moves and public declarations.The Aam Aadmi Party (AAP) is taking a confident stance towards the upcoming elections, evident from a post by Arvind Kejriwal on X. Kejriwal's message highlighted the AAP's comprehensive preparation and confidence in facing the elections, contrasted with the BJP's perceived lack of direction. He critiqued the BJP for not having a chief ministerial candidate, a cohesive team, a clear plan, or a vision for Delhi, labelling their campaign as singularly focused on opposing him. "BJP is missing. They have no CM face, no team, no planning and no vision for Delhi. They have only one slogan, only one policy and only one mission - 'Remove Kejriwal'. Ask them what they did in five years and they reply, 'Kejriwal ko bahut gaali di'," Kejriwal asserted.On the candidate announcement front, the AAP has been proactive, releasing four lists that cover all constituencies. Their final list of 38 candidates was made public on December 15. The Congress, not far behind, has announced 21 candidates. However, the BJP has not yet released its list of candidates for the 70-member Delhi Assembly, adding to the anticipation and speculation regarding their electoral strategy.







## రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా స్టార్ స్పిన్నర్.. గబ్బాలో షాకింగ్ నిర్ణయం..



భారత ఆఫ్ స్పిన్నర్ ఆర్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. గబ్బా టెస్టు ముగిసిన వెంటనే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పటి వరకు భారత టెస్టు చరిత్రలో అత్యంత విజయవంతమైన బౌలర్లలో రవిచంద్రన్ అశ్విన్ ఒకడిగా పేరుగాంచాడు. ఈ టూర్‌లో అతనికి ఇప్పటి వరకు ఒకే ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం లభించింది. అడిలైడ్ తర్వాత, అతను గబ్బా టెస్టుకు దూరమయ్యాడు. గబ్బా టెస్టు సందర్భంగా అశ్విన్ టీమిండియా ఆటగాళ్లను కౌగిలించుకుంటూ కనిపించాడు. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిని కౌగిలించుకున్నాడు. అశ్విన్ కూడా హెడ్ కోచ్ గంభీర్‌తో చాలాసేపు మాట్లాడి, ఆపై విలేకరుల సమావేశానికి వచ్చి రిటైర్మెంట్ ప్రకటించి షాక్ ఇచ్చాడు.

**అశ్విన్ అంతర్జాతీయ కెరీర్..**

అశ్విన్ టెస్టు క్రికెట్‌లో 106 మ్యాచ్‌లు ఆడి 537 వికెట్లు తీశాడు. అతను తన పేరిట 37 ఐదు వికెట్లు సాధించాడు. మ్యాచ్‌లో 8 సార్లు 10 వికెట్లు తీసుకున్నాడు. అశ్విన్ వన్డేల్లో 156 వికెట్లు కూడా తీశాడు. టీ20లో అశ్విన్ 72 వికెట్లు తీశాడు. అతను తన అంతర్జాతీయ కెరీర్‌లో 765 వికెట్లు సాధించాడు. బ్యాట్స్‌మెన్‌గానూ అశ్విన్ తనదైన ముద్ర వేశాడు. టెస్ట్ క్రికెట్‌లో 3503 పరుగులు చేశాడు. అతను మొత్తం 6 టెస్ట్ సెంచరీలు చేశాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మొత్తం 8 సెంచరీలు చేశాడు.

**అశ్విన్ కెరీర్‌లో కీలక మైలురాళ్లు..**

ఆర్ అశ్విన్ తన కెరీర్‌లో ఎన్నో పెద్ద మైలురాళ్లను సాధించాడు. రికార్డులతో పాటు 2011లో వన్డే ప్రపంచకప్ గెలిచిన జట్టులో భాగస్వామ్యం అయ్యాడు. అలాగే, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీతోపాటు ఆసియా కప్‌ను కూడా అశ్విన్ గెలుచుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులను కూడా అశ్విన్ గెలుచుకున్నాడు.

**డ్రాగా ముగిసిన గబ్బా టెస్ట్..**

భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు డ్రాగా ముగిసింది. బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరిగిన మ్యాచ్‌లో చివరి రోజైన బుధవారం కేవలం 25 ఓవర్లు మాత్రమే వేయగలిగారు. ఆస్ట్రేలియా భారత్‌కు 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే వర్షం కారణంగా ఒక రోజు ఆట రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో టీమిండియా స్పిన్నర్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు.

టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన మొనగాళ్లు.. అశ్విన్ ప్లేస్ ఎక్కడంటే?

గబ్బా టెస్ట్ ఫలితం తర్వాత అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన భారత ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్.. టీమిండియా అభిమానులకు బిగ్ షాక్ ఇచ్చాడు. ఈ ఊహించని పరిణామంతో మాజీలు సైతం ఆశ్చర్యానికి గురవుతున్నారు. బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో ఇప్పటి వరకు మూడు టెస్టులు జరిగాయి. మరో రెండు టెస్టులు ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌కు ఎంపికైన అశ్విన్‌కు కేవలం ఓకే మ్యాచ్‌లో ఆడే ఛాన్స్ దక్కింది.ఇక టెస్టుల విషయానికి వస్తే ఆర్ అశ్విన్ 537 టెస్టు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన జాబితాలో ఏడో స్థానంలో నిలిచాడు. శ్రీలంక ఆటగాడు ముత్తయ్య మురళీధరన్ ఆల్-టైమ్ టెస్ట్ వికెట్లు తీసిన జాబితాలో 800 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

## డ్రా గా ముగిసిన గబ్బా టెస్ట్.. డబ్ల్యూటీసీ టేబుల్‌లో కీలక మార్పులు.. టీమిండియా ఫైనల్ ఆడడం కష్టమే?



బ్రిస్బేన్‌లో వర్షం కారణంగా గబ్బా టెస్ట్ డ్రాగా ముగిసింది. దీంతో ఇరుజట్లు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 1-1తో సమంగా నిలిచాయి. గబ్బా టెస్ట్ తర్వాత టీమిండియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పట్టికలో మూడవ స్థానంలో కొనసాగుతోంది. అయితే పీటీసీ శాతం 55.88కి పడిపోయింది. అదేవిధంగా, ఆస్ట్రేలియా పీటీసీ శాతం 58.89కి పడిపోయింది. పాట్ కమిన్స్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది.ఇక అగ్రస్థానం విషయానికి వస్తే దక్షిణాఫ్రికా జట్టు టాప్ లేపుతోంది. హామిల్టన్‌లో జరిగిన ఆఖరి టెస్టులో ఇంగ్లండ్‌పై ఘన విజయం సాధించిన న్యూజిలాండ్ జట్టు నాలుగో స్థానంలో నిలిచింది. ఐదో స్థానంలో శ్రీలంక కొనసాగుతోంది. అయితే, వచ్చే ఏడాది ఆస్ట్రేలియాతో జరిగే రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను గెలిస్తే లంక టీం తొలి రెండు స్థానాల్లో నిలిచే అవకాశం ఉంది.

# ఏంటీ జాక్.. ప్రభాస్ రాడనే ధైర్యమా?

సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తెరకెక్కుతున్న కొత్త సినిమా 'జాక్' ప్రపంచవ్యాప్తంగా 2025 ఏప్రిల్ 1 విడుదల కానున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బొమ్మరిల్లు బాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, సిద్ధు కెరీర్‌కి మరో యూ టర్న్ కానున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. బివిఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అయితే ఈ రిలీజ్ డేట్ టాలీవుడ్ వర్గాల్లో మరో ఆసక్తికర చర్చకు తెరలేపింది.ప్రభాస్ నటిస్తున్న హారర్ కామెడీ 'రాజా సాబ్' మూవీ కూడా అదే రోజున అంటే ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది. అయితే ఇటీవల రాజా సాబ్ సినిమా పనులు ఇంకా పూర్తికాలేదని, కొన్ని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ఆలస్యం అవుతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ గాసిప్ ఆధారంగా సిద్ధు జొన్నలగడ్డ మేకర్స్ ధైర్యంగా ఏప్రిల్ 10న విడుదల తేదీని అనౌన్స్ చేశారా? అనే ప్రశ్నలు అందరిలోనూ తలెత్తుతున్నాయి.ప్రభాస్ సినిమాలు అంటేనే భారీ అంచనాలు ఉంటాయి. ప్రస్తుతం 'రాజా సాబ్' షూటింగ్ దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది కానీ, హారర్ కామెడీ జోనర్‌లో విభిన్నమైన విజువల్స్ అవసరమవుతాయి. వీటి వర్క్ కోసం మరింత సమయం తీసుకోవాల్సిన పరిస్థితి ఉందనే టాక్ ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. అదే నిజమైతే రాజా సాబ్ మేకర్స్ ఈ డేట్‌ని వాయిదా వేసే అవకాశముంది. అందుకే 'జాక్' మేకర్స్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏప్రిల్ 10 అని ప్రకటించినట్లుగా తెలుస్తోంది.సిద్ధు జొన్నలగడ్డ 'డీజే టిల్లు' తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. అందుకే ఆయన నటిస్తున్న 'జాక్' సినిమా పై భారీ హైప్ క్రియేట్ అయింది. ఈ చిత్రం యాక్షన్ డ్రామా నేపథ్యంలో రూపొందుతుండగా, సిద్ధు మాస్ గెటప్‌లో కనిపించబోతున్నాడు. బొమ్మరిల్లు బాస్కర్, ఎమోషన్స్ తోనే తనదైన శైలితో సక్సెస్ కొట్టిన డైరెక్టర్. అయితే ఇప్పుడు ఆయన మాస్ జోనర్‌లోకి అడుగుపెట్టడం 'జాక్' సినిమాకు ప్లస్ పాయింట్ గా మారింది. ఇదేదో కొత్తగా ఉంటుందనే క్యూరియాసిటీ క్రియేట్ అవుతోంది.ఒకవేళ 'రాజా సాబ్' కూడా ఏప్రిల్ 10న వస్తే టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద భారీ క్లాష్ అనివార్యమవుతుంది. సిద్ధు జొన్నలగడ్డ సినిమాలకి యూత్ లో క్రేజ్ ఉన్నా, ప్రభాస్ తో పోటీ అంటే అస్సలు రిస్క్ చేయకపోవచ్చు. ఇప్పటికి అధికారిక ప్రకటన రాలేకపోయినా, ప్రభాస్ అభిమానులు మాత్రం 'రాజా సాబ్' ఎలాంటి డిలే లేకుండా అనుకున్న టైమ్‌కే విడుదల కావాలని కోరుకుంటున్నారు. అదే సమయంలో టాలీవుడ్ వర్గాలు మాత్రం ప్రభాస్ సినిమా వాయిదా పడితే, సిద్ధు 'జాక్' కు బాగా కలిసొస్తుందని చెబుతున్నాయి. ఒకవేళ 'రాజా సాబ్' వాయిదా పడితే ఏప్రిల్ 10 డేట్ మీద 'జాక్' బాగానే బజ్ క్రియేట్ చేసుకోవచ్చు.ఈ రెండు సినిమాల డేట్‌పై స్పష్టత రావడానికి మరికొంత సమయం పట్టే అవకాశం ఉంది. 'రాజా సాబ్' వాయిదా పడినట్లు అధికారికంగా ప్రకటిస్తే 'జాక్' మేకర్స్ మరింత ధైర్యంగా ప్రమోషన్ హడావుడి మొదలు పెట్టే అవకాశం ఉంది. కానీ అదే డేట్‌కి ప్రభాస్ సినిమా కూడా విడుదలైతే, సిద్ధు జొన్నలగడ్డ కెరీర్‌లో ఇది పెద్ద సవాల్‌గా మారనుంది. ఏది ఏమైనా, ఏప్రిల్ 10కి నిజంగా ఎవరు వస్తారో.. టాలీవుడ్‌లో బిగ్ రేస్ ఎప్పుడు మొదలవుతుందో వేచి చూడాలి.




# 1960 నేపథ్యం.. ఆ కథతో కార్తి..!




కోలీవుడ్ స్టార్ హీరో కార్తి ఈ మధ్యనే మేయలగన్ అదే సత్యం సుందరంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అలరించారు. విలేజ్ పాత్రలు చేశాడంటే చాలు కార్తికి కచ్చితంగా సూపర్ హిట్ పడినట్టే అనేట్టుగా అతని సినిమాలు ఉంటున్నాయి. మన పక్కింటి అబ్బాయిగా కార్తి చేసే సహజ నటన ఆడియన్స్ ని అలరిస్తుంది. సత్యం సుందరం తర్వాత ఖైదీ 2 నే చేస్తాడని వార్తలు వస్తున్నాయి. ఐతే లేటెస్ట్ గా కార్తి కొత్త సినిమా అప్డేట్ వచ్చింది. కథ నచ్చితే కొత్త దర్శకుడా ఒక సినిమా అనుభవం ఉన్న దర్శకుడైనా సరే కార్తి సినిమా చేస్తాడు.ఈ క్రమంలోనే కార్తి చేస్తున్న 29వ సినిమా తమిజ్ డైరెక్షన్ లో వస్తుంది. 2022 లో తానక్కరన్ సినిమాతో దర్శకుడిగా తనను తాను ప్రూవ్ చేసుకున్న తమిజ్ ఇప్పుడు కార్తితో తన సెకండ్ సినిమా ఫిక్స్ చేసుకున్నాడు. ఈ సినిమా కార్తి కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో వస్తుందని తెలుస్తుంది. ఈ సినిమా 1960 రామేశ్వరం బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది.పీరియాడికల్ మూవీగా రాబోతున్న ఈ సినిమా అనౌన్స్ మెంట్ తోనే ఒక వైబ్ క్రియేట్ చేశారు మేకర్స్. కార్తి 29 ప్రీ లుక్ పోస్టర్ అదిరింది. సినిమా కోసం కార్తి కూడా మేకోవర్ చూపిస్తాడని టాక్. తెర మీద మనకు తెలియని కథలను చెప్పడం కోసం మేకర్స్ ఈ మధ్య సాహసాలు చేస్తున్నారు. విజువల్ వండర్స్ ని క్రియేట్ చేసేందుకు కృషి చేస్తున్నారు. అందుకే కొన్ని నిజ జీవిత సంఘటనలకు వెండితెర దృశ్య రూపం కల్పిస్తున్నారు.కార్తి 29 అనౌన్స్ మెంట్ తోనే సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా కూడా నెక్స్ట్ లెవెల్ లో ఉందని తెలుస్తుంది. కార్తి చేయబోతున్న ఈ సినిమా గురించి కేవలం తమిళ ప్రేక్షకులే కాదు తెలుగు ఆడియన్స్ కూడా సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. తన ప్రతి సినిమాను తెలుగు ఆడియన్స్ కోసం కార్తి చేస్తున్న ప్రయత్నానికి తగినట్టుగానే ఇక్కడ అతని సినిమాల ఫలితాలు వస్తున్నాయి. చివరగా వచ్చిన మేయలగన్ అదే సత్యం సుందరం సినిమా కూడా సక్సెస్ అయ్యింది. మరి కార్తి 29 ఎలా ఉంటుందో చూడాలి. కార్తి అండ్ టీం కూడా ఈ ప్రాజెక్ట్ పైన సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారని తెలుస్తుంది. కార్తి 29 సినిమాను డ్రీం వారియర్ పిక్చర్స్ బ్యానర్ లో ఎస్.ఆర్ ప్రకాష్ బాబు, ఎస్.ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.

# సంక్రాంతి సినిమాలు.. రన్ టైమ్ ఎంత?




ఏటా సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద అనేక సినిమాలు రిలీజ్ అవుతాయన్న విషయం తెలిసిందే. 2024 సంక్రాంతికి గట్టి పోటీనే నెలకొంది. నాలుగు తెలుగు స్ట్రయిట్ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఇప్పుడు 2025 పొంగల్ వచ్చేస్తోంది. ముందు ఏవేవో పేర్లు వినిపించినా.. ఈ ఏడాది కూడా నాలుగు సినిమాలు ఫిక్స్ అయిపోయాయి.మెగా హీరో రామ్ చరణ్ గేమ్ ఛేంజర్, గాడ్ ఆఫ్ ది మాసెస్ బాలకృష్ణ డాకు మహారాజ్, విక్టరీ వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు పొంగల్ బరిలో దిగనున్నాయి. కోలీవుడ్ హీరో అజిత్ విదాముయార్చి కూడా అప్పుడే రానుంది. దీంతో ఇప్పుడు ఈ సినిమాల రన్ టైమ్ కోసం ఇప్పుడు నెట్టింట డిస్కషన్ జరుగుతోంది.కోలీవుడ్ ప్రముఖ నిర్మాత శంకర్ దర్శకత్వం వహిస్తున్న గేమ్ ఛేంజర్.. జనవరి 10వ తేదీన విడుదల కానుంది. రామ్ చరణ్ విభిన్నమైన రోల్స్ లో సినిమాలో కనిపించనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్ ద్వారా మంచి అంచనాలు నెలకొల్పిన గేమ్ ఛేంజర్ రన్ టైమ్.. రెండు గంటల 50 నిమిషాలు ఉంటుందని టాక్ వినిపిస్తోంది.వరుస హిట్స్ తో దూసుకుపోతున్న బాలయ్య.. ఇప్పుడు డాకు మహారాజ్ చిత్రంతో సంక్రాంతి బరిలో దిగుతున్నారు. బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. జనవరి 12న రిలీజ్ అవ్వనుంది. ఆడియన్స్ కు మంచి మాస్ ట్రీట్ అందించేలా కనిపిస్తున్న డాకు మహారాజ్ మూవీ నిడివి.. 2 గంటల 45 నిమిషాలని వినికిడి.ఎఫ్-2, ఎఫ్-3 చిత్రాలు మంచి హిట్స్ అవ్వడంతో ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం మూవీపై అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. జనవరి 14న థియేటర్లలో సందడి చేయనుంది. ఆ మూవీ రన్ టైమ్.. రెండు గంటల 40 నిమిషాలుగా తెలుస్తోంది.టాలీవుడ్ లో కూడా స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉన్న అజిత్.. విదాముయార్చితో సంక్రాంతికి సందడి చేయనున్నారు. తిరుమేని దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆ సినిమా.. రన్ టైమ్ 2 గంటల 45 మినిట్స్ అని సమాచారం. అలా సంక్రాంతికి వచ్చే నాలుగు చిత్రాలు కూడా 3 గంటల్లోపు రన్ టైమ్ తోనే ఉండనున్నాయన్నమాట. మరి ఆ విషయం ఏ సినిమాకు ఎంతవరకు ప్లస్ అవుతుందో వేచి చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM